ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
మంగళవారం 30, ఆగస్టు 2022 | 16 పేజీలు



# బీజేపీ వ్యతిరేక శక్తుల ఏకీకరణ జరగాలి

- బిజేపీని ఓడించే శక్తులకు మనుగోడులో సీపీయం మద్దతు
- సీపీయం జిల్లా విస్తృత సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : దేశంలో, రాష్ట్రంలో బిజేపీ వ్యతిరేకశక్తుల ఏకీకరణ జరగాల్సిన అవసరం ఉందని సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు యం.జ్యోతి అధ్యక్షతన భద్రాచలం రెడ్డిసత్రంలో పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ముఖ్యఅతిధిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను సీపీయం శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



2లో...

## ఖమ్మం మార్కెట్లో

# మిర్చికి రికార్డు ధర

క్వింటా ధర 23వేలు | రైతు కళ్లల్లో ఆనందం

**ఖమ్మం ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్లో మిర్చికి భారీగా ధర పలికింది. రైతు కళ్లల్లో ఆనందం చూసేలా మద్దతు ధర పలికింది. మిర్చి రైతుకు కాలం కాస్త కలిసొస్తోంది. మద్ధతు ధర కూడా దొరకని మిర్చికి రికార్డు ధర పలుకుతోంది. ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్లో మిర్చి రికార్డు ధర పలికింది. మేలురకం మిర్చి క్వింటాల్‌కు 23వేల రేటు దక్కింది. కొనుగోళ్లు ప్రారంభమైన రెండురోజులకే భారీగా ధరలు పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాత్రిపడిన వర్షానికి తడిచిన మిర్చి రకానికి రేటు కాస్త తక్కువగా ఉంది.

వివరాలు 2 లో..





## భద్రాచలంలో భారీగా

# గంజాయి పట్టివేత



- సుమారు రూ.1.20కోట్ల గంజాయి, రెండు కార్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద రెండు లగ్జరీ కారుల్లో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.1,18,80,000ల విలువల గల 594 కేజీల గంజాయిని పట్టుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనపై భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ పట్టణ పోలీసు స్టేషన్‌లో విలేకర్ల సమావేశం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్‌రాజ్ మాట్లాడుతూ .. అక్రమ రవాణదారులపై ఉక్కుపాదం మోపుతామని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు.

2 లో...

# అవినీతి రహిత పాలన మోడీకే సాధ్యం

- తెలంగాణలోనూ బిజెపి దే విజయం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి వర్మ

ప్రభాతవార్త ప్రత్యేకప్రతినిధి ఖమ్మం : దేశంలో అవినీతి రహిత పాలన అందించే సత్తా నరేంద్రమోడీకే ఉందని కేంద్ర ఈశాన్యరాష్ట్రాల సహకార సహాయమంత్రి బి.ఎల్.వర్మ అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఖమ్మంలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014కు పూర్వం కేంద్రంలో అధికారంలో ఉన్న మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం పూర్తిగా వివిధ కుంభకోణాల్లో కూరుకుపోయిందని అనేక మంది మంత్రులు జైళ్లకు కూడా వెళ్లారని ఆయన గుర్తుచేశారు.



2 లో...

# అండగా ఉంటాం.. అధైర్యపడకండి - కేంద్రమంత్రి బిఎల్.వర్మ

- కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి
- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించేందుకు చర్యలు

ఖమ్మంరూరల్,ప్రభాతవార్త : ఆగస్టు 15న దారుణ హత్యకు గురైన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోపరేటివ్ శాఖ మంత్రి బి.ఎల్.వర్మ సోమవారం పరామర్శించారు. ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి వెళ్లి తమ్మినేని కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

15 లో...

## ఒకటో తేదీ నుంచి

# వంట బంద్

- నెలలు గడుస్తున్నా ఇవ్వని బిల్లులు
- లక్షల్లో పేరుకుపోయిన మిడ్డే మీల్స్ బిల్లులు
- చేసేదేమీ లేక చేతులెత్తేస్తున్న వైనం



2 లో...

చంద్రుగొండ, ప్రభాతవార్త

జిల్లాలోని చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో మొత్తం 68 పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గాను ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు అధికారులకు తెలిసిన లెక్కల ప్రకారం దాదాపు రూ. 10 లక్షలకు గాపై బిల్లులు ఉన్నట్లు సమాచారం. గత ఏడు నెలల నుంచి బిల్లులు పడక మిడ్డేమీల్స్ వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేసేదేమీ లేక మండలంలోని పాఠశాలలో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి వంట చేయడం బంద్ చేస్తున్నట్లు కొందరు తెలిపారు.

# అధిక ధరలను నియంత్రించాలని ప్రజాపంథా ర్యాలీ



ప్రభాతవార్త ఖమ్మం : ఆహార ఉత్పత్తులపై జీఎస్టీని ఎత్తివేయాలని, పెరుగుతున్న గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌ను ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నెస్పీ క్యాంపులోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం నుండి ప్రారంభమైన ర్యాలీ సరితా క్లినిక్ సెంటర్, సంజీవరెడ్డి భవన్, వైరారోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుంది.

# వంట బంద్

మొదటి పేజీ తరువాయి

చంద్రుగొండ మండలం రావికంపాడు పాఠశాలలో మిడ్డేమీల్స్ బిల్లులు గత ఏడు నెలల నుంచి రాకపోవడంతో రూ.1.70 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టామని, ఇక మావల్ల కాదు ముందుగానే మీడియా ద్వారా సెప్టెంబర్ ఒకటో తేదీనుంచి వంట బంద్ చేరస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే లక్షల్లో పెట్టుబడి పెట్టి దుకాణాల్లో అప్పులు చేసి నెలలు గడుస్తున్నా అప్పులు ఇవ్వకపోవడంతో మాకు కూడా దుకాణదారులు సరుకులు అప్పు ఇవ్వడం నిరాకరించడంతో చేసేదేమీ లేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు జి.లక్ష్మీనరసమ్మ అన్నారు. అదే తరహాలో చంద్రుగొండ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో వంట చేస్తున్న గడ్డం రాధాకు కూడా గత ఏడాది బిల్లుతో పాటు ఈ ఏడాది జూన్ నెల నుంచి ఇప్పటి వరకు బిల్లులు పడకపోవడంతో ఒంటిపై ఉన్న నగలను తాకట్టు పెట్టి విద్యార్థులకు అన్నం వండి పెట్టినట్లు తెలిపారు. ఇక పెట్టేందుకు కూడా ఏమీ లేదు. ఇప్పటికే లక్ష రూపాయలకు పైగా బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కూడా సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి వంట బందు చేస్తున్నట్లు తెలిపారు. అలాగనే మండలంలో మరికొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వర్కర్లు బిల్లులు పడక వంట వండటం నిలిపి వేయనున్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే మధ్యాహ్నం భోజనం తింటున్న వేల మంది విద్యార్థులు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిల్లులు వెంటనే చెల్లించి విధంగా చర్యలు చేపట్టి ప్రభుత్వం నుంచి అందజేయాల్సిన మధ్యాహ్న భోజనం మధ్యలోనే అగిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**– ఇప్పటికే రూ.లక్ష 70 వేలు పెట్టాను: జి.లక్ష్మీ నరసమ్మ**



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామం పాఠశాలలో మిడ్డేమీల్స్ చేస్తున్నాం. గత ఏడు నెలలు నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులు పాలు అయ్యామన్నారు. ఇప్పటికే లక్ష 70 వేల రూపాయలు పెట్టుబడి పెట్టాము. ఇక మా వల్ల కాదు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి మిడ్డే మీల్స్ నిలిపివేస్తున్నట్లు ఆమె తెలిపారు. బిల్లులు చెల్లిస్తే తప్ప వంట వడ్డించలేమని తెలిపారు.

**– వంటిపై బంగారం తాకట్టు పెట్టా : జి.రాధ, వర్కర్**



చంద్రుగొండ జెడ్పీ పాఠశాలలో గతంలో మూడు నెలలు ఈ ఏడాది జూన్ నెల నుంచి ఇప్పటి వరకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దొరికిన కాడికి అప్పులు చేసి అది సరిపోక ఒంటిపై ఉన్న నగలు సైతం తాకట్టు పెట్టి వంట చేసి పెట్టామన్నారు. ఇప్పటికే లక్షకు పైగా బిల్లులు రాకపోవడంతో అప్పులు కూడా ఇవ్వకపోవడంతో చేసేదేమీ లేక తాము కూడా ఒకటో తేదీ నుంచి మిడ్డే మీల్స్ మానేస్తున్నట్లు రాధ తెలిపారు.

**– విద్యాధికారులు వివరణ...**

వాస్తవానికి బిల్లులు జాప్యం జరిగిన మాట వాస్తవమే.. రెండు మండలాల్లో పది లక్షలకు పైగా బకాయిలు ఉన్నట్లు ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. సోమవారం నుంచి ఓ రెండు పాఠశాలల బిల్లులు పడినట్లు చెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా బిల్లులు అందించేందుకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# అవినీతి రహిత పాలన మోడీకే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ఆ తరువాత కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం అవినీతి, కుంభకోణాలను అదుపు చేసిందని ఆయన చెప్పారు. నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అవినీతి రహిత పాలన అందిస్తోందని ఆయన కితాబిచ్చారు. మోడీ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ఉచితంగా దేశ ప్రజలకు వ్యాక్సిన్ అందించటం ద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడినట్లు అయిందని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజల చేత జన్‌ధన్ యోజన కింద 45 కోట్ల ఖాతాలు బ్యాంకుల్లో తెరిపించిన ఘనత మోడీకే దక్కిందన్నారు. మూడులక్షల 49వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం పేదలకు నిర్మించిందని ఆయన చెప్పారు. ఉజ్వల పథకం కింద పేద మహిళలకు 9 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఆయుష్మాన్ పథకం కింద పేదలకు ఐదులక్షల వరకు ఖర్చు అయ్యే వైద్య సహాయం అందించే పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. లాక్‌డౌన్ సందర్భంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారని ఆయన గుర్తుచేశారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా ఆజాద్ ఇక అమృత మహోత్సవం పేరుతో ఉత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులను చూసి సంతోషించానని అన్నారు. తెల్దారుపల్లిలో తమ్మినేని కృష్ణయ్య హత్యను ఆయన ఖండించారు. ఆ కుటుంబాన్ని తాను పరామర్శించినట్లు చెప్పారు. మీడియా సమావేశంలో తమిళనాడు రాష్ట్ర కోకన్వీనర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని, నాయకులు కడగంటి రమేష్, విజయరాజు, సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మహిళా నాయకురాలు ఉప్పల శారద, బిజెపి ఖమ్మం కార్పొరేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపంథా ర్యాలీ

మొదటి పేజీ తరువాయి

కలెక్టరేట్ ముందు పోలీసులు నియంత్రించినప్పటికీ ప్రజాపంథా నాయకులు, పోలీసుల మధ్య తీవ్రమైన తోపులాటతో కలెక్టరేట్‌లోకి వందలాది మంది కార్యకర్తలు దూసుకెళ్లారు. కలెక్టరేట్ ముందు బైఠాయించి జీఎస్టీని ఎత్తివేయాలని, ధరలు నియంత్రించాలని నినాదించారు.

**గబ్బర్‌సింగ్ ట్యాక్స్ ఎత్తివేయాలి : ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

మోడీ అధికారంలోకి వచ్చిన 100 రోజులకే ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది ఏళ్లలో అత్యధిక ధరలు పెంచారని సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. జీఎస్టీ కాస్త గబ్బర్‌సింగ్ ట్యాక్స్‌లా మారి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలను హింసిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీగా వాడే ఆహార ఉత్పత్తులపై జీఎస్టీ ట్యాక్స్ వేయటం దుర్మార్గం అన్నారు. గుర్రపు పందాలు, జూదము లాంటి వాటిపై జీఎస్టీ మినహాయించి పాలు, పెన్సిళ్లు, పంచదార లాంటి నిత్యవసర వస్తువులపై జీఎస్టీ వేయటం ఏమిటని అన్నారు. ప్రజలపై భారాలు మోపి పోగుపడ్డ కోట్ల రూపాయలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కనీస వేతనాలు ఇవ్వకుండా ఉపాధి హామీ లేకుండా ఉద్యోగాలు లేకుండా ధరల భారంతో ఎలా జీవించాలని ప్రశ్నించారు. ప్రజాపంథా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలకి పూనుకున్నామని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచుతున్న అన్ని రకాల భారాలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ప్రతినిధి బృందం కలెక్టర్‌ని కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, శివలిగం, మలీదు నాగేశ్వరరావు, సి.వై.పుల్లయ్య, కె.అర్జున్‌రావు, రామయ్య, బందెల వెంకయ్య, వెంకన్న, ఆవుల అశోక్, లాల్మీయ, లలిత, శిరోమణి, ఝాన్సీ, శ్రీను, కె.నాగేశ్వరరావు, గంటా శ్రీను, ఆజాద్, శరత్, వెంకటేష్, భరత్, రాకేష్, సురేష్, కుర్ర ఎంకన్న, మారుతి మల్లయ్య, కేలోతు లక్ష్మణ్, గుమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ వ్యతిరేక శక్తుల ఏకీకరణ జరగాలి

మొదటి పేజీ తరువాయి

ఎర్రజెండా ఔనత్యం పెంచేవిధంగా పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బిజేపీ రాజకీయ స్వార్థంతో మనుగోడు ఉప ఎన్నికను సృష్టించిందని తమ్మినేని విమర్శించారు. మనుగోడు ఎన్నికల్లో బిజేఈని ఓడించే శక్తులకు సీపీయం మద్దతు తెలుపుతుందని తమ్మినేని తెలిపారు. బిజేపీ దేశవ్యాప్తంగా మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలనే కుట్రపూరితమైన రాజకీయలను బిజేపీ తెలంగాణలో కూడా చేయాలని బిజేపీ కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పోడుభూముల సమస్యలను పరిష్కారం చేయడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. వర్గ సామాజిక సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలను చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో సీపీయం బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నిర్ణయించిందని తమ్మినేని వీరభద్రం తెలిపారు. పోడుభూములపై హక్కులకోసం, పోడు సాగుదారులపై నిర్భందానికి వ్యతిరేకంగా త్వరలోనే భద్రాచలం నుండి హైద్రాబాద్ వరకు మహాపోడు పాదయాత్ర చేస్తామని సీపీయం ప్రకటించిందని, కార్మికుల కనీస వేతనాల జీవోలు విడుదల చేయాలని 36 రోజుల నుండి సమ్మె చేస్తున్న విఆర్ఏ సమస్యలను పరిష్కారం చేసి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. గోదావరి వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేల వరద సహాయం నేటికి పూర్తిస్థాయిలో అందలేదని ఎద్దేవా చేశారు. విస్తృత సమావేశం ప్రారంభసూచికగా పార్టీ జెండాను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ ఎం.పీ మిడియం బాబురావు ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకట్రాములు, మచ్చా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, గుగులోతు ధర్మా, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, కే.బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, యం.బీ.నర్సారెడ్డి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, అన్ని మండలాల కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యువతి మృతదేహం లభ్యం



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బుద్ధి ప్రమీలరాణీ (26) అనే యువతి గత మూడు రోజుల క్రితం అదృశ్యమై సోమవారం విఘతజీవిగా భద్రాచలం డంప్‌యార్డ్ వద్ద పడి ఉన్న సంఘటన చోటుచేసుకుంది. లక్ష్మీపురం గ్రామానికి చెందిన బుద్ధి సత్యనారాయణ, రమణమ్మల ద్వితీయ కుమార్తె అయిన బుద్ధి ప్రమీలారాణి ఈ నెల గురువారం భద్రాచలంలోని రామాలయనికి వెళ్లివస్తానని చెప్పి తిరిగి ఇంటికి చెరక పోవటంతో మృతిరాలి తల్లిదండ్రులు బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు.సోమవారం ప్రమీలరాణీ మృత దేహం భద్రాచలంలోని డంపింగ్‌యార్డ్ పక్కన గోదావరి ఒడ్డున గుర్తించిన స్థానికులు మృతురాలి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. సమాచారం తెలియగానే సంఘటన ప్రదేశానికి చేరుకుని మృతదేహం తన కుమార్తెగా గుర్తించి స్థానిక భద్రాచలం పోలీసులకు సమాచారం తెలియజేశారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న భద్రాచలం సబ్ ఇన్స్‌పెక్టర్ మధుప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి ఆమె మృతిపై విచారణ చేపట్టినట్లు తెలియజేశారు. మృతురాలు గత కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా ప్రవర్తిస్తుందని, ఆ తరుణంలోనే భద్రాచలం రామాలయానికి వెళ్ళి రాములవారిని దర్శించుకుని వస్తానని తల్లి రమణమ్మకు చెప్పి ఇంటి నుండి గురువారం బయలుదేరి వచ్చిందని తండ్రి తెలియజేశారు. ఆ రోజు సాయంత్రం వరకు ఇంటికి చేరకపోయే సరికి చుట్టూ పక్కలవారిని, బంధువులను ప్రమీలారాణీ గురించి ఆరా తీసినా ఎటువంటి సమాచారం లేకపోవడంతో బూర్గంపహాడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ప్రమీలారాణి ఆచూకీ కనుక్కోవడంలో తాత్సారం చేశారని, తల్లిదండ్రులు భద్రాచలం రామాలయానికి వెళ్లిందని ఫిర్యాదులో పేర్కొన్న ఆ కోణంలో విచారించకపోవడం దురదృష్టకరమని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఫిర్యాదు అందిన రోజునే సమగ్ర దర్యాప్తు చేపట్టి సీసీ పుటేజ్‌ను పరిశీలించి ఉంటే ఆమె ప్రాణాలతో బ్రతికేదని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. భద్రాచలం రామాలయం నుండి పార్క్‌కు చేరుకున్న ఆమె కాలినడకనే ఆ పరిసర ప్రాంతాలన్ని తిరిగినట్లు స్థానికులు తెలియజేస్తున్నారు అంటే ఆ రోజునే సీసీ కెమెరాల యొక్క పుటేజ్‌ను పరిశీలించి ఉంటే ఆమె ప్రాణాలతో తల్లిదండ్రులకు దక్కేదని, పోలీసుల నిర్లక్ష్యం ఒక నిండుప్రాణాన్ని బలి తీసుకుందని, తల్లిదండ్రులతో కడుపుకోత మిగిల్చారని మహిళా సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే భద్రాచలంలో స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మృతురాలు ప్రమీలారాణి గురువారం రామాలయం నుండి కరకట్టమీదుగా పార్కు వచ్చిందని, పార్కులో కొంతసేపు గడిపి అనంతరం కరకట్ట మీదుగా నడుచుకుంటూ గోదావరి స్నానాల రేవువైపు వెళ్ళినట్లు తెలియజేశారు. ఈమె మృతిపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సాయంత్రం పొద్దుకునికే సమయంలో కరకట్ట మీదుగా ఒంటరిగా వెళ్ళడం, ఆమెపై ఎవరన్న అఘాయిత్యం చేశారా .. లేక మతిస్థిమితం లేక ఆమె నిర్మానుష్యంగా ఉండే గోదావరి ఒడ్డున కలిగిన డంప్‌యార్డ్ వద్దకు వెళ్ళి ఆత్యహత్యకు పాల్పడిందా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలియవచ్చింది. పోస్టుమార్టం రిపోర్టు అనంతరం ఈమె మృతిపై దర్యాప్తు ఒక అవగాహనకు రానున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమీలరాణీ మృతి చెందిందని తెలియటంతో బూర్గంపహాడ్‌లోని లక్ష్మీపురం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

మొదటి పేజీ తరువాయి

నిరంతరం నిఘా గస్తీ చేపట్టడం వలన గంజాయి అక్రమ రవాణాను అరికడతామని అన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద పోలీసులు భద్రాచలంటౌన్ పోలీసు స్టేషన్ ఎస్సై మధుప్రసాద్ తన సిబ్బంది కానిస్టేబుల్ రామారావు, లక్ష్మణ్‌లతో కలిసి ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా భద్రాచలం వైపు నుండి సారపాక వైపుకు వెళ్తున్న టయోటా ఇన్నోవా ఏపీ 39సీఏ0149, మారుతీ సుజుకీ స్విఫ్ట్ ఏపీ35ఏఎఫ్ 0378 గల రెండు కార్లును ఆపి తనిఖీ చేసే నేపథ్యంలో షిఫ్ట్ కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు కారు దిగి పారిపోయారు. ఇన్నోవా కారులో ఉన్న వ్యక్తి అదుపులోకి తీసుకున్నారు. ఇట్టి వ్యక్తి సమక్షంలో రెండు కారులను తనిఖీ చేయగా రెండు కార్లులో రూ.1,18,80,000ల విలువ గల ప్రభుత్వ నిషేధిత గంజాయి 297 ప్యాకెట్లలో ఒక్కొక్క ప్యాకెట్‌లో 2 కేజీల చొప్పున 594 కేజీల గంజాయి లభించగా కారులో ఉన్న వ్యక్తిని విచారించగా బూర్గంపహాడ్ మండలం తాళ్ళగొమ్మురుకు చెందిన ములగాడ అన్వేష్ అని వయస్సు 30 సంవత్సరాలుగా తేలిందని పేర్కొన్నారు. అదేవిధంగా పారిపోయిన వ్యక్తులు గడిగట్ల కుమార్, పల్లింటి ప్రవీణ్‌గా తేలిందని తెలియజేశారు. వీరు ముగ్గురు కలిసి మోతుగూడెం దగ్గరలోని సుకుమామిడి వద్ద రాము, మహేందర్ అనే వారి నుండి గంజాయిని తీసుకుని చెన్నైకి చెందిన జయకుమార్‌కు అప్పగించేందుకు తీసుకెళ్తున్నట్టుగా నేరమంగీకరించగా పంచనామా ద్వారా గంజాయిని రెండు కారులను స్వాధీన పరుచుకుని ములగడ అనేష్‌ని అదుపులోకి తీసుకోగా ఇన్స్‌పెక్టర్ నాగరాజురెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ పేర్కొన్నారు.

# విఆర్ఏ సమస్యలపై ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్



తల్లాడ, ఆగస్టు 29,ప్రభాతవార్త

అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ 3 సార్లు విఆర్ఎల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని తమ పార్టీ అధికారంలోకి రాగానే విఆర్ఎల సమస్యలు పరిష్కరిస్తామని మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి కెసిఆర్ విధానాలపై ధ్వజమెత్తారు. సోమవారం తల్లాడలో గ్రామసేవకులు 35 రోజుల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తుండగా సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నేటి వరకు కార్యరూపం దాల్చలేదని ఇక ౨డ ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయకుండా వేరే రాష్ట్రాలలో దానాలు, దర్మాలు చేస్తున్నారని వచ్చే ఎన్నికలలో మీకెందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి విఆర్ఎలు ఇబ్బందులు పడుతూ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఆందోళన చేసే పరిస్తితికి రావటం దారుణమని ప్రభుత్వానికి పనిచేయాలనే సత్తా దమ్ము లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు ఆమె వెంట మానుకొండ రాధాకిషోర్, కె మానవతారాయ్, ఎం రామకిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసేవకులకు పూర్తి సంఘీబావం తెలిపారు

**రేణుకా కార్యక్రమంలో దొంగలు హల్‌చల్**

రేణుకాచౌదరి పర్యటనలో దొంగలు హల్‌చల్ చేసారు మాజీ మండల కా ం గ్రెస్ అధ్యక్షులు కాపా అప్పయ్యను కలిసేందుకు సిద్ధం అవ్వగా ఆయనకు సమీపంలో ఉన్న ఓ నాయకుడి జేబులో రూ. 5వేలు, మరో నాయకుడి వద్ద రూ. 2వేలు జేబులో ఉన్న పాన్‌కార్డు, ఎటిఎంలను దొంగలు ఎంచక్కగా దొంగిలించి పరారయ్యారు.

**రేణుకాచౌదరి కార్యక్రమానికి స్తానిక నాయకులు దూరం**

మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి కార్యక్రమానికి స్తానిక కాంగ్రెస్ నాయకులు దూరంగా ఉన్నారు. ఈ కార్యక్రమం ఎందుకు చేపట్టారో కూడా అర్దంకాని ప్రశ్నగా మిగిలింది. అసలు మండలంలో కాంగ్రెస్ జానెడు ఉండగా ఈ విషయం వేరే మండలాల నుండి వచ్చినవారికి తప్ప స్తానిక నాయకులు, విలేకరులకు సమాచారం లేదు. అయితే కాంగ్రెస్ నాయకులకు ఇంత జరుగుతున్నా బుద్ధి రావడం లేదని చర్చ జరిగింది.

# ప్రశాంతంగా వినాయకుని పండుగ జరుపుకోవాలి





తల్లాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త

శాంతియుత వాతావరణంలో ప్రకృతి ఒడిలో వినాయక పండుగ జరుపుకోవాలని ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేసారు. సోమవారం జవ్వాజి సుబ్బారావు ఇంటివద్ద మండల తెరాస అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి అధ్యక్షతన 600 మందికి విత్తన విగ్రహాలను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ సర్వ దోషాల నివారణకు వినాయక పూజలు ఎంతో ఉపకరిస్తాయని ఇటీవల కాలంలో ప్రకృతికి విరుద్దంగా సమాజం నడిచే పరిస్తితి వచ్చిందని, కరోనా వల్ల కూడా పండుగలు చేసుకునే పరిస్తితి లేకుండా పోయిందని గుర్తుచేసారు. మతాలకు సంబందం లేకుండా పండుగను ఘనంగా జరుపుకోవాలని వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండటం కోసం తమ మిత్రుల సహకారంతో మొక్కలు మొలిచే విగ్రహాలను తయారు చేయించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, రాయల శేషగిరి, దొడ్డా శ్రీను, దిరిశాల ప్రమీల, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, ఎండివో రవీంద్రారెడ్డి, ఎస్ఐ పి సురేష్, గంటా శ్రీలత, డి వెంకట్‌లాల్, జవ్వాజి సుబ్బారావు, మిట్టపల్లి నర్సింహారావు, కనకదుర్గా ప్రసాద్, దగ్గుల శ్రీనవాసరెడ్డి, పెరిక నాగేశ్వరరావు, నంబూరి మోహనరావు, షేక్ ఈసు, జివిఆర్,డి అజయ్, చల్లా నాగులు, గుండ్ల వెంకటేశ ్వర్లు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం- పచ్చదనాన్ని పెంపొందిద్దాం





కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:

పచ్చదనాన్ని మరింతగా పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాల వారికి బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ ఎం.చిరంజీవి,చిలుముల రమేష్ పిలుపునిచ్చారు.ప్రపంచ నీటి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మిషన్ భగీరథ కామేపల్లి మెయిన్ ట్యాంక్ ఆవరణంలో సోమవారం కార్మికుల భాగస్వామ్యంతో పచ్చని మొక్కలను నాటారు.నాటిన మొక్కలను నీళ్ళు పోసి రక్షణ కవచాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నీటిని సంరక్షిద్దాం అని, అవసరం మేరకు నీటిని వినియోగించాలని,వృదా కాకుండా చూడాలని కోరారు.నీటి వినియోగం,ఆదా పై అవగాహన అలవర్చుకోవాలని కోరారు.ప్రతి నీటి బొట్టును ఆదా చేయాలని అన్నారు.సూపరిండెంట్ ఇంజనీర్ సూచన మేరకు మెయిన్ ట్యాంక్ ఆవరణంలో కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు గోకినేపల్లి నాగరాజు, చల్లా లక్ష్మణ్, చిల్లా కోటేశ్వరరావు, నేరెళ్ళ వెంకటేశ్వర్లు,బోరి గొర్ల వెంకటేశ్వర్లు, పేరసాని సందీప్,కనికరపు సంపత్, కనికరపు వినయ్, బత్తుల మల్లయ్య, తమ్మిశెట్టి సంపత్‌కుమార్, దేవుండ్ల కొండ, ఎర్రబోయిన కిట్టు, చిల్లా సురేష్, వాంకుడోత్ శ్రీకాంత్, బానోత్ భాను మొక్కలు నాటారు.

# ఆహార ఉత్పత్తులపై జీఎస్టీని రద్దు చేయాలి

## ప్రజాపంథా డిమాండ్




కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:

సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర ప్లినం పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి, భారీ ప్రదర్శనకు కామేపల్లి ,సింగరేణి సంయుక్త మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ సింగరేణి కామేపల్లి సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్వి రాకేస్ మాట్లాడుతూ....దేశంలో రాష్ట్రంలో రోజురోజుకి నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలు బతికే పరిస్దితి లేకుండా చేస్తున్నారని ఆవేదన వెల్లబుచ్చారు.పసిపిల్లలు తాగే పాలపై జీఎస్టీ విధించటం చాలా దారుణమని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపిన అధిక ధరలను పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని,ఆహార ఉత్పత్తులపై మోపిన జీఎస్టీ భారాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను కూడా వెంటనే తగ్గించాలని అన్నారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాల ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల నాయకులు లక్ష్మినర్స్ ,లక్ష్మినారాయణ, వడ్డే వెంకటేశ్వర్లు, బోగి భద్రయ్య, లక్పతి, చల్ల రాజు, శ్రీను, లక్ష్మినారాయణ, రామారావు, ముత్తయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్‌షార్టు సర్క్యూట్ వలన రూ.లక్ష ఆస్తి దగ్ధం



నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:

విద్యుత్‌షార్టు సర్క్యూట్ జరగటం వలన ఆదివారం రాత్రి నేలకొండపల్లి లోని వీసం రమణమ్మ అనే మహిళకు చెందిన ఇంట్లోని సామానులు మంటలలో దగ్దమైనాయి. ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో హటాత్తుగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో టివి, డబుల్‌కాట్ బెడ్, మంచాలు, వంట పాత్రలు, వస్త్రాలు, ఇతర సామానులు దగ్దమైనాయి. ఈ ప్రమాదంలో దాదాపు రూ.లక్ష విలువైన ఆస్తి దగ్దమైందని భాదితులు తెలిపారు.

## తిరుపతయ్యకు ఘన నివాళి

బోనకల్, ఆగస్టు 29, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెల్లబోయిన తిరుపతయ్య ఆకస్మికంగా మృతి చెందారు. చొప్పకట్లపాలెంలో ఆయన పార్థీవదేహానికి జిల్లా కాంగ్రెస్ అద్యక్ష లు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు దుర్గాప్రసాద్, మండల అద్యక్షులు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్ మాట్లాడుతూ.... తిరపయ్య మృతి పార్టీకి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్దిస్తూ సంతాపం తెలియజేశారు. ఆయనకు సంతాపం తెలిపిన వారిలో జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబు, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె జమాలుద్దీన్ ఉన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం



తల్లాడ, ఆగస్టు 29, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్‌క్లబ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తల్లాడ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 10వేలు విలువ గల క్రీడా సామాగ్రిని వితరణగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని అన్నారు. జాతీయ ఆటల దినోత్సవం సందర్భంగా శుబాకాంక్షలు తెలిపారు. ఆర్‌సి దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యానచంద్ పుట్టిన రోజున క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. చదువుతో పాటు ఆటలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలని ప్రతి ఏడాది పాఠశాలకు పుస్తకాలు, అల్పాహారం, ఇపుడు ఆట వస్తువులు తల్లాడ లయన్స్‌క్లబ్ వారు ఇస్తున్నట్లు చెప్పారు. ఎంఇఓ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు మంచిగా చదువుకుని ఆటల్లో కూడా పోటీ పడాలన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఏది చెప్పినా విని ఆచరించాలన్నారు. మాతృభాషలో ప్రావీణ్యం సంపాదించి వేరే భాషలు కూడా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అనుమోలు సర్వేశ్వరరావు, డిసిలు మిట్టపల్లి నరసింహారావు, జవాజి నగేష్, పులబాల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, సేలం వెంకటరెడ్డి, కేతేపల్లి బాస్కరరావు, కటిక శ్రీకాంత్, సింగిరికొండ సతీష్, ఎ ా చ్ ఎం శ్రీనివాసరెడ్డి,

**డాక్యుమెంట్లు పోయినవి**

**కొండ్ర స్వరూపారాణి వైఫ్‌ఆఫ్ సంజీవకుమార్, శ్రీనగర్‌కాలనీ, రోడ్డునెం.13, చంద్రవిహార్ ఫ్లాట్‌నెం.202,** ఖమ్మం నివాసం ఉంటున్న నేను **ది.28.06.2022** మంగళవారం స్టేషన్ రోడ్డు లోని ఆనంద్‌భవన్ హోటల్లో టిఫిన్ చేయటానికి వెళ్లి డాక్యుమెంట్లు ఉన్న కవర్‌ను అక్కడే మర్చిపోయాను. **డాక్యుమెంట్ నెం. 3558/2013.** కావున ఈ డాక్యుమెంట్ కవర్ దొరికిన ఎడల వారు మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో అప్పగించగలరు.లేదా **సెల్ నెం:9949013105**లో సంప్రదించగలరు.




## నవరాత్రులకు కలెక్టర్, ఎస్పీలకు ఆహ్వానం అందజేసిన యంగ్‌బాయ్స్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



శ్రీవరసిద్ధి వినాయక 19వ నవరాత్రులు మహోత్సవాలలో భాగంగా భద్రాచలంలో యంగ్‌బాయ్స్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15 అడుగుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు యంగ్‌బాయ్స్ యూత్ అధ్యక్షులు మల్లెల లోకేష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆకుల వెంకట్, సంపత్‌రెడ్డి, యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీసీసీబీ బ్యాంకును సందర్శించిన చైర్మన్ నాగభూషణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద ఉన్న డీసీసీబీ బ్యాంకును ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ కే.నాగభూషణం సోమవారం సందర్శించారు. డీసీసీబీ బ్యాంకుకు రాగానే మేనేజర్ ప్రసన్నప్రియా తన సిబ్బందితో చైర్మన్‌కు స్వాగతం పలికారు. అనంతరం బ్యాంకు యొక్క పనితీరు, రైతులకు అందుతున్న సేవలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. బ్యాంకులో ఇచ్చిన గోల్డ్‌లోన్ వివరాలు, డిపోజిట్, టర్నోవర్ వివరాలను మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగభూషణంను సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. బ్యాంకు పనితీరు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో యు.ముత్తయ్య, డైరెక్టర్ వెంకటరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, డీసీసీబీ సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్‌లో సంపూర్ణ బంద్ విజయవంతం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త :*

అఖిలపక్షం ఆధ్యర్యంలో సోమవారం బూర్గంపహాడ్ మండల బంద్ కార్యక్రమం విజయవంతమవ్వడంతో సహకరించిన వ్యాపారస్తులకు, ఆటో యూనియన్, రైతులకు, మహిళలకు, పెద్దలకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదములు జేఏసీ కమిటీ తెలియజేశారు. 11వ రోజు దీక్షలో భాగంగా ఎనిమిదొవ వార్డు సభ్యులు తోకల అనిత, 9వ వార్డు సభ్యులు గోనెల దుర్గ, తోకల సతీష్, గోనెల వెంకన్న ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు దీక్షలో పాల్గొనడం జరిగింది. దీక్షలో కూర్చున్న వారికి టిడిపి నాయకురాలు తాతా మాధవి లత, మహిళ ఇంచార్జ్ కుంజా వెంకటరమణ, ఆకుల పద్మ తదితరులు పూలమాలలు అందించి దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు ప్రాంత ప్రజల సమస్యను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



అదేవిధంగా అఖిలపక్ష రాజకీయ ప్రముఖులందరూ ముంపు సమస్యలపై ప్రసంగించారు. అనంతరం అఖిలపక్ష నాయకులందరూ బూర్గంపహాడ్ మండల ప్రాంతాన్ని పోలవరం అథారిటీ కమిటీ ఏర్పాటుచేసి, సర్వే నిర్వహించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని నినదించారు. దీక్షలో పాల్గొన్న వారికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి నియోజకవర్గ నాయకులు బట్టా విజయ గాంధీ, నాయకురాలు బర్ల నాగమణి, టిడిపి మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీష్, సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు భయ్యా రాము సత్యనారాయణ, సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీను, మండల కార్యదర్శి ముప్వా వెంకటేశ్వరావు, ముదిగొండ బాలకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు చుక్కపల్లి బాలాజీ, బిజెపీ కిసాన్ రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, న్యూసెంచరీ విద్యాసంస్థల అధినేత లైక్ ఆశిక్, రాజు, ఏఐవైఎఫ్ నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, హుజూర్ ఆటో యూనియన్ నాయకులు కన్నా శ్రీను, గద్దల వీరయ్య, భాస్కర్, భజన సతీష్, మున్నా, మహమ్మద్ బాబా, ఎడారి రాంబాబు, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బాచి, దాసరి సాంబ, భూపల్లి నరసింహారావు, చెక్కం సుబ్రహ్మణం, రాయుడు, వెంకటేశ్వర్లు, కేసుపాక రామకృష్ణ, తోకల రవిప్రసాద్, రామ తులసి, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్‌తోనే యాదవుల అభివృద్ధి

**-డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం**

*చర్ల ప్రభాతవార్త :*

రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాదించారని డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం అన్నారు. గుంపెనగూడెం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాయిల తిరుపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ తలసాని శ్రీనివాస యాదవ్ కృషితో రాష్ట్రంలో అనేక మందికి గొర్రెలు పంపిణీ చేసి వారి జీవనోపాధికి ఎంతో తోడ్పాటును



అందించారని గుర్తుచేసారు. త్వరగా మరో దఫా గొర్రెల పంపిణీ సిద్ధం అయ్యాయని తెలిపారు. యాదవుల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వంలోను పలు పదవుల్లో యాదవులకి సముచిత స్థానం కల్పించారని గుర్తుచేసారు. అనంతరం యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడగాని పరమేష్ యాదవ్ గోకుల కృష్ణ ట్రస్ట్ చైర్మన్ నాగ సీతరాములు మాట్లాడుతూ యాదవులు ఇప్పుడిప్పుడే అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని మరింత అభివృద్ధి సాదించాలని కోరారు. ప్రభుత్వం యాదవులను ఆదుకోవడానికి మరింత కృషి చెయ్యాలని కోరారు. యాదవ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ, టిఆర్ఎస్ మండల సెక్రటరీ నక్కిబోయిన శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో నిర్వహించిన భారీ అన్నదాన వితరణలో సుమారు రెండువేల మంది వరకు అన్నదానాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం నాయకులు వల్లపు యాకయ్య యాదవ్, మద్దిబోయిన సత్యనారాయణ, పొలిబోయిన నాగేశ్వరరావు, గోసుల నర్సింహరావు, గోళ్ల నవీన్, పంకు వెంకట్, సైదుబాబు, బంటు, ఏడుకొండలు, పుచ్చకాయల తిరుపతి, పుచ్చకాయల మురళీ, మెంతుల నాగరాజు, యాదాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**-భద్రాచలం ఏఎస్పీకి ఫిర్యాదు చేసిన దుమ్ముగూడెం సర్పంచ్‌లు, టిఆర్ఎస్ నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణపై దాడి చేసిన సీపీఐ దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దుమ్ముగూడెం మండల సర్పంచ్‌ల సంఘం, టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో



భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ రోహిత్‌రాజ్‌ను కలిసి ఈ ఫిర్యాదు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ .. భద్రాచలంలో శనివారం రాత్రి నర్సాపురం సర్పంచ్‌పై దాడి చేసిన దారపునేని రమేష్, బల్లా సాయికుమార్‌లను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఇర్పా చంటి, సర్పంచ్‌లు వర్సా శివరామకృష్ణ, మడకం చందు, కాటిబోయిన వెంకటేశ్వరరావు, సోడె కొండయ్య, తెల్లం రామకృష్ణ, సోడె జ్యోతి, తెల్లం వరలక్ష్మి, మిడియం జయ, ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, సోడె తిరుపతిరావు, వర్సా బాలకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు కుంజా నాగేశ్వరరావు, పొడియం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి గాయత్రి బ్రాహ్మణుల సేవా సంఘ సమావేశం

*సారపాక, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాక వినాయకుడి గుడి ఆవరణలో గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెల్ది మోహన్‌శర్మ, ఉపాధ్య క్షులు, కార్యదర్శులు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్క కార్యాచరణ, ఇక ముందు జరుగు విషయాల గురించి చర్చించారు. బ్రాహ్మణుల అభ్యుదయానికి తీసుకోవాల్సిన సమస్యల పరిష్కారాల గురించి అధ్యక్షులు ఇతర సభ్యులు మాట్లాడారు.




# క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేయండి

## స్విమ్మింగ్ విన్నర్లను అభినందించిన కలెక్టర్



**మధిర,ఆగస్టు 29, ప్రభాతవార్త :**
జిల్లా కేంద్రంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ మారుమూల ప్రాంతాల పిల్లల్లో ఉన్న క్రీడా కౌశల్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవం (మేజర్ ధ్యాన్చంద్ జయంతి) కార్యక్రమంలో ఆయన



ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో ప్రతిభను ప్రదర్శించి పథకాలు సాదించిన విద్యార్థులకు ఆయన పతకాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఉన్న క్రీడ ప్రతిభ పాఠవాలను వెలికి తీయడంలో భాగంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిపుణులైన శిక్షకులచే జిల్లా కేంద్రంలో ఇప్పించడం జరుగుతున్నదని, దీనిని సద్వినియోగంచేసుకోవాలని తల్లిదండ్రులను విద్యార్థులను ఆయనకోరారు. ఈ దిశగా పీఈటీలు స్పోర్ట్స్ అథారిటీ సెక్రటరీలు పాఠశాలల యాజమాన్యాలు హెచ్ఎంలు చర్యలు చేపట్టాలని అన్నారు. మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటడం పట్ల ఆయన అసోసియేషన్ చైర్మన్ జంగా నర్సి రెడ్డి, సంతోష్లతో పాటు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మధిరలో మినీ స్టేడియం నిర్మాణంతో పాటు ఇతర క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రత్యేకించి స్విమ్మింగ్ సంబంధించి ఏర్పాట్లును చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు చేయడం జరిగిందని, మరిన్ని అంశాలపై దృష్టి సారించాల్సి ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా స్విమ్మింగ్ పై ఉననన ఆసక్తితో రోజు మధిర నుండి ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంకి వచ్చి శిక్షణను పొందిమెడల్స్ను సాధించడం పట్ల క్రీడాకారులు శ్రీరామోజు, సాయి, శరత్, చంద్ర, మనోజ్, శాన్వి, పియాన్షు, శ్రీభద్రలను ప్రత్యేకంగా అభినందించారు. వీరికి తొడ్పాటు సహకారం అందించిన జిల్లా క్రీడా అధికారి పరందామరెడ్డి కోచ్ కొండల్ను మధిర స్విమర్స్ అసోసియేషన్ సభ్యులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# వియం.బంజర్లో విత్తన గణపతి మట్టి ఉచిత విగ్రహాలు పంపిణి

**పెనుబల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త ::**
అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ వినాయకచవితి. పర్యావరణాన్ని కాపాడాలని, ప్రకృతిని కాపాడాలని, సంస్కృతికి, ఐక్యతకు నిదర్శనం మన పండుగలు. ఏ పూజా కార్యక్రమం జరగాలన్నా ముందుగా వినాయక పుష్పాలు, ఆకులు పర్యావరణాన్ని కాపాడాల్సి వచ్చింది. సమాజంలో దైవభక్తితో పాటు, పర్యావరణాన్ని పరిరక్షించాల్సి న ఉద్దేశంతో విత్తన వినాయకుడు కాన్సెప్ట్తో సత్తుపల్లి నియోజకవర్గంలో వేల విగ్రహాలు పంపిణీలో భాగంగా సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో వియం. బంజర్ సెంటర్లో విత్తన గణపతి మట్టి ఉచిత విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన



సాంప్రదాయంలో ప్రతి పండుగ ప్రకృతి నుంచి పుట్టిందన్నారు. అన్ని మతాల వారు, కులాలకు అతీతంగా ఏకమై సంఘటితం కావాలనే ఉద్దేశ్యంతో పర్యావరణానికి కొత్త శక్తినిచ్చే శక్తి తనయుని ఉత్సవం వినాయకచవితి అని ఇటువంటి పండుగ నాడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తయారైన విగ్రహాలు రసాయన రంగులతో ముస్తాబైన మూర్తులను పూజించడం కన్నా మట్టి వినాయకుడి మహావినాయకుడన్న స్పృహ అందరిలో రావాలని, విత్తన గణపతి విశేష గణపతి అని నిశ్చయానికి రావాలని ప్రతి ఒక్కరు తొమ్మిది రోజులు విత్తన గణపతిని పూజించడం విత్తన గణపతితో పండుగ నిర్వహించడం వలన తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడు మరో పది రోజుల్లో మొక్కగా మొలుస్తాడని అన్నారు. అందుకే విత్తన గణపతి మట్టి విగ్రహాలు ఉచిత పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పీటిసి చెక్కిలాల మోహన్రావు, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో మేజర్ ధ్యాన్చంద్ జయంతి



**వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:**
వైరా మండలం గన్నవరం నందు సమావేశం నిర్వహించి జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాష దినోత్సవాలను గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత హాకీకి చిరస్మరణీయ విజయాలు అందించి హాకీ మాంత్రికుడిగా పిలువబడిన మేజర్ ధ్యాన్చంద్ 117వ జయంతి పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపి వారి సేవలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా వ్యవహారిక భాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకటరామ్మూరినత పంతులు పుట్టినరోజు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపి ఆయన తెలుగు భాషకు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పిఈటి క్రీడా దినోత్సవం గురించి తెలుగు ఉపాధ్యాయులు భాషా దినోత్సవం గురించి వివరించారు. ఈ కార్యనకమంలో ఉపాధ్యాయులు యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, రామకృష్ణస్వామి, నర్సింహారావు, ఆదర్శకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో పువ్వాళ్ళ విస్తృత పర్యటన

**వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:**



వైరా పట్టణ సీనియర్ కాంగ్రేస్ నాయకులు బొర్రా గోవిందరావు సతీమణి బొర్రా లక్ష్మి ప్రధమ వర్ధంతి, వైరా పట్టణంలోని 14వ వార్డులో బానోతు టీక్యా దశదిన కార్యక్రమానికి, దేవిశెట్టి అన్నపూర్ణ దశదిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ నాయకులు మూడుముంతల గంగరాజుయాదవ్, పొదిల హరినాథ్, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వైరా పట్టణ సీనియర్ కాంగ్రేస్ నాయకులు పాలేటి నర్సింహారావు, పల్లపు కొండలు, బోళ్ళ గంగారావు, అప్జల్, దాసరి కుటుంబరావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల ఓబిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, వైరా మండల నాయకులు గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అదనపు ఎస్సైగా స్వప్న

**మధిర,ఆగస్టు 29, ప్రభాతవార్త :**



మధిర పట్టణ అదనపు ఎస్సైగా గంజి స్వప్నను నియమిస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ ఆదేశాలు ఇచ్చారు. నూతనంగా నియమితురాలైన స్వప్న సోమవారం విధుల్లో చేరారు. మధిర సర్కిల్ ఇన్సిపెక్టర్ ఒడ్డుబోయిన మురళిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమె 2018సబ్ ఇన్సిపెక్టర్ బ్యాచ్కు చెందిన వారు విధుల్లో చేరిన అదనపు ఎస్సై స్వప్నను పట్టణ ఎస్సై సోమ సతీష్కుమార్ సిబ్బంది అభినందించారు.

## ఏఐఎస్ఎప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా లక్ష్మణ్ ఎన్నిక

**మధిర, ఆగస్టు 29, ప్రభాతవార్త :**



అఖిల భారత విద్యార్థి సమైక్య ఎఐఎస్ఎప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మద్దెలకు చెందిన మడుపల్లి లక్ష్మణన 2వ సారి ఎన్నికైయ్యారు. ఈ నెల 26, 27వ తేదీలలో కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కొత్త కమిటీలో లక్ష్మణ్కు తిరిగి అవకాశం కల్పించారు. 2015లో ఏఐఎస్ఎప్ సభ్యత్వం తీసుకొని 2016లో ఎఐఎస్ఎప్ ఖమ్మం జిల్లా ఉపాద్యక్షులుగా జిల్లా పునర్విభజనలో జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ తొలిసారి 2017 సంవత్సరంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, 2018లో ఖమ్మం జిల్లా ఎఐఎస్ఎఫ్ అద్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతరం 2018 సెప్టెంబర్లో రాష్ట్ర 2వ మహాసభల్లో రాష్ట్ర కార్యవరనగ సభ్యునిగ, డిసెంబర్ 2021లో ఖమ్మంలో జరిగిన ఏఐఎస్ఎప్ ఖమ్మం జిల్లా 26వ మహాసభల్లో 2వ సారి ఏఐఎస్ఎప్ ఖమ్మం జిల్లా అద్యక్షునిగా నియమించబడ్డారు. లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తానని ఏఐఎస్ఎప్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతానన్నారు. ఈ ఎన్నిక పట్ల సీపీఐ జిల్లా మండల నాయకులు, ప్రజా సంఘ బాధ్యులు పలువురు అభినందనలు తెలిపారు.

## విధుల్లో చేరిన ఏఈ ఆర్ శ్రీనివాసరావు

**ఎర్రుపాలెం,ఆగస్టు 29, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మామూనూరు సెక్షన్ విద్యుత్ శాఖ ఎఈగా ఆర్ శ్రీనివాసరావు సోమవారం విదుల్లో చేరారు. ఈ మేరకు మధిర సబ్ డివిజన్ ఏడీఈ సీహెచ్ సుధాకర్రావుకి తన యొక్క జాయినింగ్ రిపోర్ట్ అందజేసి సెక్షన్ బాధ్యతలు స్వీకిరంచారు. మామునూరు సెక్షన్ ఏర్పడిన తర్వాత తొలిసారిగా పూర్తిస్థాయిలో ఏఈగా నియమితులైన ఆర్ శ్రీనివాసరావుని మధిర విద్యుత్ శాఖ రెవిన్యూ కార్యాలయ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సీహెచ్ ప్రభాకర్రావు, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా హెచ్టీ సర్వీసుల సెక్షన్ ఏడీఈ రాంబాబు, విద్యుత్ శాఖ సబ్ డివిజన్ సిబ్బంది అభినందించారు.

## వెంకయ్య మృతి తీరని లోటు

**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన బత్తుల పెద్ద వెంకయ్య మృతి తీరని లోటు అని తెలంగాణ ప్రదేశ్ కమిటీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గడిపల్లి సైదులు, దేవండ్ల సీతారాములు, కోల వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల రమేష్, బత్తుల లక్ష్మీనారాయణ, తమ్మిశెట్టి రాందాస్, చల్లా శ్రీరామ్, బత్తుల వెంకటేష్, కె.వీరస్వామి, ఎస్కె షంషుద్దీన్, చల్లా సత్యం, చల్లా తిరుమలరావు, బత్తుల వెంకటేశ్వర్లు, దేవెండ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.




## వచ్చేనెల 4న సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష

### - 98,880 మంది అభ్యర్థులకు హాల్‌టికెట్లు జారీ

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



వచ్చేనెల 4వ తేదీన సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్ష కోసం తెలంగాణలోని 8 జిల్లాల్లోని 187 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డైరెక్టర్ (పా) ఎస్.చంద్రశేఖర్ వెల్లడించారు. 177 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేయగా 1.02 లక్షల మంది ధరఖాస్తు చేసుకున్నారని, అయితే అర్హతలున్న 98,880 మందికి హాల్‌టిక్కెట్లు జారీ చేశామని అన్నారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను సింగరేణి వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని అన్నారు. హైదరాబాద్ - 1,2, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణకు ప్రతీ రీజియన్‌కు ఒక్కో చీఫ్ కో ఆర్డినేటర్‌ను నియమించామని, ప్రతీ కేంద్రానికి పర్యవేక్షకులు ఉంటారని అన్నారు.

## విద్యార్థులను క్యాటరింగ్‌కు పంపిన వారిపై చర్యలు తీసుకోవాలి

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కిన్నెరసాని గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థులను క్యాటరింగ్‌కు పంపిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సంఘటనపై పూర్తి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు., ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరయ్య, వంశీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలు

**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**

జాతీయ క్రీడా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని బిఅర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆద్వర్యంలో అండర్ 19 బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా యువజన క్రీడల అధికారి బుర్ర సునిత ముఖ్య అతిధిగా హాజరై మేజర్ ద్యాన్ చంద్ చిత్ర పటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు ఎండి సలీం, తిరుపతి, శరత్, శ్యాం, ప్రణయ్, అఖిల్ పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

విద్యారంగ సమస్యల పరిష్కారంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు రావి శివరామకృష్ణ అన్నారు. కొత్తగూడెంలోని శేషగిరిభవన్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతమైన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జాతీయ ఉద్యమ ఆకాంక్షలకు, రాజ్యాంగానికి, ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం 2020 లోపాలపుట్టని, విద్యార్థి లోకం దీనిని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. దేశంలో జాతీయ విద్యావిధానం వల్ల దాదాపు 90 శాతం విద్యార్థులు నాణ్యమైన



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారీకరణ వల్ల ఎస్సీ,ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నద్దునూరి అశోక్ స్టాలిన్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్, బరిగెల వెంకటేష్, క్రాంతి, పోతుకు ప్రవీణ్, రెహమాన్ పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ స్పోర్ట్స్‌డే



*కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

జిల్లా ఒలంపిక్ అసోసియేసన్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా క్రీడాకారులను సన్మానించారు. సింగరేణి జీఎం పర్సనల్ కే.బసవయ్య పాల్గొని ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు., ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ మేనేజర్ గట్టు స్వామి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ పాస్‌నెట్, సుందర్‌రాజ్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహిధర్, రాజేంద్రప్రసాద్, ఇనిగాల మొగిలి, మట్టపర్తి రమేష్, కాశీం, సదానందం పాల్గొన్నారు.

# లీకవుతున్న భగీరథుడు

*పాల్వంచ/లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ప్రయాణీకులు, వాహనదారులు, పాదచారులు, పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ నటరాజ్‌సెంటర్‌లో మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తీసిన గుంట ప్రమాదకరంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతూ ఆ రహదారిపై వెళ్తున్నారు. దీంతో అక్కడ రద్దీ ఎక్కువగా ఏర్పడుతోంది. అదే విధంగా లక్ష్మీదేవిపల్లి మండలం ఇల్లెందు క్రాస్‌రోడ్ సమీపంలో పైప్‌లైన్ పగిలిపోవడంతో తాగునీరంతా వృధాగా పోతోంది. దీంతో జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పగిలిపోయిన పైపులను మరమ్మతులు చేసి తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ


కరపత్రాలను విడుదల చేస్తున్న అధికారులు

*పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

పాల్వంచ గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను పంపినీ చేయనున్నట్లు సొసైటీ చైర్మన్ రమేష్ రాథోడ్ తెలిపారు. పాల్వంచలోని ఐటీడీఏ కాంప్లెక్స్ వద్ద ప్రతిమలతో పాటు పూలు, పండ్ల మొక్కలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాల్వంచలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చింతా శ్రీకాంత్, ఎంఈవో శ్రీరాంమూర్తి, డాక్టర్ రవిబాబు నాయక్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీరునాయక్‌లు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ పాఠశాలలో మాతృభాషా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కవిత, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం మట్టి గణపతులను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, ఉపాధ్యాయులు శౌరి ఇన్నయ్య, కో ఆప్షన్ మెంబర్ తుమ్మలపల్లి వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్ పుష్ప పాల్గొన్నారు.

## శ్రీరాగాలో ధ్యాన్‌చంద్ జయంతి

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*

స్థానిక మేదరబస్తీలోని శ్రీరాగా స్కూల్‌లో ప్రముఖ హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా నేషనల్ స్పోర్ట్స్‌డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్కూల్ కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వరరావు, సైమన్, ప్రసాద్, రాజు, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీ

*పాల్వంచ రూరల్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:*



మండలంలోని పునుకుల వద్ద ఎస్సై శ్రీనివాస్‌ఆధ్వర్యంలో సోమవారం వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. పత్రాలు లేని వాహనాలు వెంటనే పత్రాలు తీసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజావాణి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త: ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందజేసిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు., సోమవారం కలెక్టరేట్‌సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల ధరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. అనంతరం మన ఊరు - మనబడి కార్యక్రమంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు ఎఫ్‌టీవో జనరేట్ చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ఆఫీస్ ద్వారా ఫైళ్ల



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్

నిర్వహన, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై చర్చించారు. సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని, పనులు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. దళితబందు పథకానికి ఎంపిక చేసిన లబ్దిదారులు చేపల పెంపకాన్ని చేపట్టేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భక్తులు మట్టి విగ్రహాలు నెలకొల్పే విధంగా వార్డుల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పంపిణీ చేపట్టాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం నుంచి పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మట్టి విగ్రహాలు పంపిణీ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, ఉద్యాన అధికారి మరియన్న తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఉన్నత పాఠశాలలో మెడికల్ క్యాంపు

కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త:




వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అరుంధతి

సింగరేని ప్రధాన ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుంధతి ఆధ్వర్యంలో సింగరేణి హైస్కూల్ విద్యార్థులకు సోమవారం మెడికల్ క్యాంపును నర్విహించారు. సీఎంవో బీవీ రావు, ఏసీఎంవో డాక్టర్ సుజాతల ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. పిల్లల వైద్య నిపుణులు శ్రీనివాసరావు పాల్గొని పిల్లలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్‌రావు, ఇబ్బంది రేణుక, రచన పాల్గొన్నారు.

### మైనార్టీ స్టడీ సర్కిల్‌లో

## ప్రవేశ పరీక్షకు ధరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని రాష్ట్ర మైనార్టీస్ స్టడీ సర్కిల్‌లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ ప్రవేశ పరీక్షకు ధరకాస్తు చేసుకోవాలని, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని జిల్లా మైనార్టీ అధికారి కే.సంజీవరావు అన్నారు. యూపీఎస్‌సీ, సీసాట్ పరీక్ష కోసం ఈ విద్యాసంవత్సరంలో వంద మంది మైనార్టీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారని, రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం, దివ్యాగులకు 3 శాతం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు అన్ని పత్రాలతో ఈ నెల 22వ తేదీ నుంచి ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారని, సెప్టెంబరన 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు స్క్రీనింగ్ టెస్టు ఉంటుందని చెప్పారు. మరింత సమాచారం కోసం 040- 23236112 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## త్రివేణికిడ్స్‌లో ధ్యాన్‌చంద్ జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 29 - ప్రభాతవార్త:



మండలంలోని త్రివేణి టాలెంట్ స్కూల్‌లో హాకీ లెజెండ్ ధ్యాన్‌చంద్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... పిల్లలందరూ ధ్యాన్ చంద్‌ను మనస్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాన్ని లెజెండ్‌లా పూర్తి చేయాలని అన్నారు. డైరెక్టర్ జగదీష్, సీఆర్‌వో మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్, కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ సౌజన్యలు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలి

పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త: వినాయక మంటపాల వద్ద ప్లాస్టిక్ వాడవద్దని, మట్టి విగ్రహాల స్థాపన ప్రోత్సహించాలని పాల్వంచ ఎస్సై నరేష్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. మైక్‌లకు అనుమతులు తీసుకొని విద్యుత్ సంబంధిత అనుమతులు పొందాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



మాట్లాడుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

కొత్తగూడెం, ఆగస్టు 29 - ప్రభాతవార్త: రానున్న వినాయక చవితి పండుగను భక్తులు క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం తాటిపల్లి రెసిడెన్సిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కంచర్ల చంద్రశేఖర్, వందనపు శ్రీధర్‌లు మాట్లాడుతూ... జిల్లా ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సౌకర్యం పొందడానికి ఖచ్చితంగా ఆ శాఖ అధికారులను సంప్రదించాలని చెప్పారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగే నిమజ్జన వేడుకలు తొలుత స్థానిక గణేష్ టెంపుల్‌లో పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం ప్రకాశం స్టేడియంలో అతిరథ మహారథులతో ప్రత్యేక పూజలు, హోమం ఉంటుందని, ఆ తర్వాత శోభాయాత్ర ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉపాధ్యక్షుడు ఎర్రా కామేష్, కూరా శ్రీధర్, కుడిక్యాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బూస్టర్‌డోస్ స్పెషల్ డ్రైవ్‌ను ఉపయోగించుకోండి

పాల్వంచ, ఆగస్టు 29 - ప్రభాతవార్త: కరోనా బారిన పడకుండా చేపట్టిన కోవిడ్ వ్యాక్సినేషన్‌లో రెండు డోస్‌లు వేసుకున్న వారు మూడో డోస్ కింద బూస్టర్ డోస్ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచ గడియకట్టలో చేపట్టిన బూస్టర్ డోస్ స్పెషల్ డ్రైవ్‌లో వ్యాక్సినేషన్ ప్రక్రియను కొతనఆవల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ పద్మ, మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్ భీమయ్య, బొందిల రాంబాబు, గడ్డం



రమణయ్య, ఆర్‌పీ అరుణ, మున్నా పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



క్రీడా దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చంద్రుగొండ, ఆగస్టు 29 - ప్రభాతవార్త: స్థానిక చంద్రుగొండ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం ఉండేటి ఆనంద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన స్పోర్ట్స్‌డేలో మండల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంఈవో సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవాన్ని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పిల్లల్లో క్రీడల పట్ల మక్కువ పెంచేలా పోటీలు నిర్వహించాలని అన్నారు., అనంతరం క్రీడల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఈడీ వై.రామారావు, పీఎస్ హెచ్‌ఎం సీత, ఉపాధ్యాయులు మంజుశ్రీ, నరసింహారావు, రాజశ్రీ, ఉమారాణి, కౌసర్ బేగం, శకుంతల, లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కనూ బతికించాలి

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:



మొక్కలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ

ఇంటి ఆవరణలో నాటిన ప్రతీ మొక్కను బ్రతికించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఆరో వార్డులో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ పంపిణీ చేసిన మొక్కల్లో ఒక గులాబీ, మందారం, జామ, నిమ్మ మొక్కలను ఇంటింటికీ అందజేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సాహితి, అంగన్‌వాడీలు, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కాశీహుస్సేన్

కొత్తగూడెం స్పోర్ట్స్, ఆగస్టు 29 - ప్రభాతవార్త:



జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా కొత్తగూడెం త్రీ ఇంక్లైన్‌కు చెందిన మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పెదపాటి కాశీహుస్సేన్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన నేపద్యంలో కొత్త జిల్లాకు నూతన కమిటీని ఎన్నుకునేందుకు ఖమ్మంలోని ఐఎంఏ హాల్‌లో జరిగిన సమావేశంలో ఈ నియామకం జరిగింది. రాష్ట్ర అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ ఆఫీజ్‌ఖాన్ పర్యవేక్షణలో ఈ నియామకం జరిగింది. కాశీహుస్సేన్ ఎంపిక పట్ల జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ చైర్మన్ కృష్ణారావు, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనిగాల మొగిలి, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపీకృష్ణ, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిహారిక, గుగులోత్ కృష్ణలు అభినందనలు తెలిపారు.

# పేదల వైద్యుడు ... ప్రజల్లో దేవుడు ..

**- పేద ప్రజల మన్ననలు పొందుతున్న గ్రామీణ వైద్యుడు**

**- గత 30 సంవత్సరాలుగా ఎంతోమంది రోగులకు చికిత్సలు**

**- గ్రామీణ వైద్యులకే వైద్యుడు శేఖర్‌బాబు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వైద్యుడు దేవుడితో సమానం అంటారు .. ఆ నానుడిని నిజం చేస్తూ గ్రామీణ వైద్యం నిర్వహిస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతున్న గ్రామీణ వైద్యుడు డా.ముదపాక శేఖర్‌బాబు గత 30 సంవత్సరాల క్రితం దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెంలో ప్రాక్టీస్‌ను పెట్టి అనేకమంది పేదలకు గత 30 సంవత్సరాలుగా వైద్యం అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న గ్రామీణవైద్యుడు శేఖర్‌బాబు. తన పరిమితికి లోబడి వైద్యచికిత్సలు చేస్తూ హోమియో వైద్యంలో కూడా ప్రావీణ్యం సంపాదించి రోగులకు వైద్యం అందిస్తున్నాడు. తన వద్దకు వచ్చిన పేషెంట్లకు నామమాత్రపు ఫీజు వసూలు చేస్తూ వారికి తగ్గ బడ్జెట్‌లోనే మందులను రాస్తూ వైద్యచికిత్సలు చేస్తున్న శేఖర్‌బాబు మిగతా గ్రామీణ వైద్యులకు ఆదర్శంగా నిలిచాడు. తన వద్దకు వచ్చిన రోగులకు మంచి పలకరింపు ఆప్యా యతతో మాట్లాడడం, ఆరోగ్య విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవడం, రోగులకు ఇచ్చే మనోధైర్యంతో సగం రోగం తగ్గిపోతుందనే భావన ప్రజల్లో ఉంది. భద్రాచలంలో పేరుగాంచిన ప్రముఖ వైద్యుడు శంకరయ్య వద్ద ప్రాక్టీస్ చేసి వైద్యంలో మెలకువలు నేర్చుకొని గత 30 సంవత్సరాలుగా ప్రాక్టీస్ నిర్వహిస్తూ అనేక మంది పేదలకు వైద్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రస్తుతం దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ప్రాక్టీస్‌ను నిర్వహిస్తూ వైద్యచికిత్సలు చేస్తున్నాడు. మండలంలోని ఆ వైద్యుని పేరు తెలియని ప్రజలు లేరు. మండలంలోని మారుమూల గ్రామాలలో ప్రజలు సైతం తమ కుటుంబసభ్యులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా డా.శేఖర్‌బాబు గుర్తుకు వస్తారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ తన పరిమితికి లోనయ్యి వైద్యచికిత్స చేసి తనకు చేతకాని ఆరోగ్య సమస్యలు రోగికి ఉండే వెంటనే అటువంటి వారిని భద్రాచలంకు రిఫర్ చేస్తూ వారి ప్రాణాలను కాపాడుతుంటారు. ఏది ఏమైనా ప్రస్తుతం ఉన్న గ్రామీణ వైద్యం పట్ల ప్రజలకు రోజురోజుకు తగ్గుతున్న నమ్మకాన్ని డా.శేఖర్‌బాబు నిలబెడుతూ అనేకమంది ప్రజల్లో విశ్వాసాన్ని నింపుతున్నారు.



# బదిలీపై వెళ్తున్న ఏపీవోను సత్కరించిన పీవో గౌతమ్

భద్రాచలం ప్రభాతవార్త :

ప్రభుత్వ ఉద్యోగి అయిన తర్వాత అధికారులకు కానీ, క్రింది స్థాయి సిబ్బందిలకు కానీ, బదిలీలు అనేటివి సహజమని కానీ ఒకే చోట అందరితో కుటుంబ సభ్యుల కలిసి మెలసి పనిచేసి బదిలీపై వెళ్లడం వలన బాధాకరంగా ఉండటం ప్రతి ఒక్కరికి సహజమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో బదిలీపై వెళుతున్న ఏపీవో పవర్ అనురాధను, యూనిట్ ఆఫీసర్లు, ఐటీడీఏ సిబ్బంది ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని, శాలువాలతో సన్మానం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోని ఇండ్లలో కానీ, పరిశ్రమలలో కానీ, ప్రస్తుతం మన ఐటీడీఏ కార్యాలయంలో గానీ, కరెంటు లేనిదే క్షణమైనా ఉండలేమని, కరెంట్‌కి సంబంధించిన సేవలను ఏజెన్సీ ఏరియా పరిధిలోని గిరిజన గ్రామాలలో ఎంతో మర్యాదగా, ఓపికగా గిరిజన ప్రజలకు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చి వారికి ఎనలేని సేవలు చేసిన ఏపీఓ పవర్ అనురాధ అందరి మదిలో ఆమె యొక్క పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బదిలీలు అనేవి ప్రతి ఉద్యోగికి సహజమని అయినా ఇంతకాలం అందరితో కలగలుపుగా ఉండి తన ఉద్యోగ ధర్మాన్ని ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వర్తించి అధికారుల ప్రశంసలు పొంది, బదిలీపై వెళ్లడం, బదిలీ అయిన ఆమెకు గాని ఆమెతో పనిచేసిన సిబ్బందికి గాని బాదాకరంగా ఉండొచ్చు కానీ, ఆమె ఎంత దూరం వెళ్లడం లేదని ఉమ్మడి ఖమ్మం జిల్లా మధిరకు మాత్రమే వెళుతుందని, అయినా ఐటీడీఏ కార్యాలయంలో అవసరమైతే ఆమె యొక్క సేవలను తప్పనిసరిగా ఉపయోగించుకుంటామని అన్నారు. ఏపీవో పవర్ అనురాధ పని పట్ల ఎంతో ఓపిక, శ్రద్ధతో ఆమె యొక్క విధులు ఎటువంటి మాట రాకుండా పనిచేశారని, కానీ ఆమె యొక్క సేవలు ఈ కార్యలయము వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనులు ఎంతో సంతృప్తి చేందేవారని, ప్రతి గిరిజన గ్రామంలో ఆమె యొక్క పేరు ఎప్పుడు మారు మ్రోగుతూ ఉంటుందని, ఎందుకంటే ఆమె పని ఏసేరే కరెంటు సంబంధించిన వృత్తి అని ప్రతి గిరిజన రైతు మొదలకొని గిరిజన గ్రామాల ప్రజలు ఆమెను ఒక దేవతల కొలుస్తారని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి ఆమె యొక్క పనితీరును ప్రశంసించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, ఎస్ఓ సురేష్ బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అల్లరి ముఖలకు అడ్డాగా మారిన వైన్‌షాపులు

**-అర్ధరాత్రి దాటినా మద్యం అమ్మకాల జోరు**

**-మత్తులో విచక్షణ కోల్పోతున్న యువత**

**-కళ్ళుండి చూడలేని యంత్రాంగం**

సారపాక, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మేజర్‌గ్రామపంచాయతీ సారపాకలో వైన్‌షాపులు అల్లరి మూఖలకు అడ్డగా మారినవి. సోమవారం సారపాకలోని ఒక వైన్‌షాపు వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య మొదలైన ఘర్షణ ఒకరి వ్యక్తి ప్రాణాపాయ స్థితికి తీసుకొచ్చింది. వివరాలలోకి వెళితే సారపాకలోని ఒక వైన్‌షాపు వద్ద మద్యాహ్నం సమయంలో మద్యం మత్తులో స్థానిక నాగినేనిప్రోలు గ్రామానికి చెందిన మడుపల్లి గణేష్, సారపాకలోని గాంధీనగర్‌కు చెందిన కేసుపాక శ్రీకాంత్‌ల మధ్య రేగిన వాగ్వివాదం కొట్లాటకు దారితీసింది. ఈ వివాదం మద్యం మత్తులో ఉన్న గణేష్ విచక్షణ కోల్పోయి బీరుబాటిల్‌తో శ్రీకాంత్‌పై దాడి చేసి తలను పగలకొట్టాడు. ఈ దృశ్యం చూసిన స్థానికులు భయబ్రాంతులతో పరుగులు తీసారు. రక్తంమడుగులో ఉన్న శ్రీకాంత్ పరిస్థితిని స్థానిక బూర్గం పహాడ్ పోలీసులు సమాచారం అందించగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని శ్రీకాంత్‌ను ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్స అందిస్తు న్నారు. ఇటువంటి సంఘటనలు గతంలో కోకొళ్ళలు చెప్పుకోవచ్చు. మండల వ్యాప్తంగా ప్రతి గల్లీకి రెండు నుండి మూడు వరకు బెల్ట్‌షాపులు అర్ధరాత్రి దాటే వరకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో మద్యం మత్తులో యువత వీరంగం సృష్టిస్తున్నారు. అంతేకాకుండా అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇంతజరు గుతున్న మండలంలోని ఎక్సైజ్ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోగా వైన్‌షాపులను మించి బెల్ట్ షాపులకు సహాయసహకారాలు అందిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల కాలంలో ఏ ఒక్క బెల్ట్‌షాపుపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఎవరైనా ఈ బెల్ట్‌షాపుల వద్ద అల్లార్లు తట్టుకోలేక అధికారులకు ఫిర్యాదు చేస్తే, ఫిర్యాదు చేసినా నిమిషాలలోనే బెల్ట్‌షాపు యజమానులకు పూర్తి సమాచారం చేరవే స్తున్నారు. దీనితో ఆ బెల్ట్‌షాపు యజమానులు ఫిర్యాదు చేసిన వారిపై భౌతికదాడులకు దిగిన సంఘటనలు అనేకం ఉన్నవి. బూర్గంపహాడ్ మండలంలో సుమారు 1000 బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నా .. ఎక్కడా ఎక్సైజ్ అధికారులు నియంత్రించిన దాఖలాలు కనిపించడం లేదని మహిళా సంఘాలు ఆవేదనం వ్యక్తం చేస్తున్నాయి.

# శ్రీకాళహస్తి ఆలయంలో ప్రభుత్వవిప్ రేగా ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు29:



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కుటుంబసమేతంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రభుత్వవిప్ రేగాను సకలమర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం వేదపండింతులు ఆశీర్వచనాలు అందించి స్వామివారికి చిత్రపటాలను అందజేసి శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌పార్టీ నాయకులు వట్టం రాంబాబు, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎన్.రాజు, ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు పోలెబోయిన అనిల్‌కుమార్, గుమ్మడివెల్లి ప్రసాద్, వేణు, సంగీత్, శ్రీకాంత్, మహేందర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి మారుపేరు ఆ యువత

**-70వేల ఆర్థిక సహాయం అందించిన యువకులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొరంపల్లి బంజరు గ్రామానికి చెందిన కట్టుకోజు శశికళ(32) అనే మహిళ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందటంతో, తల్లి మృతితో ఆమె కుమార్తెలు పూజిత, భవ్యశ్రీ చిన్నారులకు భవిష్యత్తు అంధకారం కావడంతో వారికి అండగా ఉండి ఆర్థికంగా ఆదుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి గ్రామంలో కొందరు ఆర్థికసహాయ సహకారాలు చేస్తూ మరింత సహాయం కోసం ఒక గ్రూపును క్రియేట్ చేసి అందులో దాతలు సహకరం కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మోరంపల్లి బంజరు గ్రామానికి చెంది హైదరాబాదులో ఉద్యోగం చేసుకుంటున్న తాళ్ల రాజశేఖర్ రెడ్డి, తాళ్ల జైశ్రీ రెడ్డి, పెరం లక్ష్మీనారాయణ రెడ్డి, ఐటీసీ ఉద్యోగి కైపు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 మంది యువత కలిసి సోమవారం శశికళ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. చిన్నారులైన పూజిత, భవ్యశ్రీల భవిష్యత్‌కు బంగారు బాట వేసేందుకు ఈ యువకులు ముందుకొచ్చి భారీ స్థాయిలో ఆర్థిక సహాయం అందించడం మానవత్వానికి మారుపేరుగా నిలిచారు. వీరికి సంబంధించిన ఫ్రెండ్స్ అందరు హైదరాబాదు, బెంగళూరుతో పాటు ఇతర గ్రామాల్లో ఉన్నవారు కలిసి దాతృత్వం చాటుకోవటం వారి గొప్పతనం. ఆ చిన్నరులకు అండగా నిలబడేందుకు మన రాష్ట్రం కాదు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉద్యోగం చేసుకుంటున్నా పలువురు యువకులు స్పందించి ఎవరికి తొచినంత వారు ఆర్థిక సహయం చేయడం అభినందనియమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వార్డు నెంబర్ సెనగా మల్లేష్, మేడం సంజీవరెడ్డి, కైపు రమేష్ రెడ్డి, జే.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సెప్టెంబర్ 20న పాదయాత్రను జయప్రదం చేయండి

*కార్పొరేషన్ ఆగస్టు 29 ప్రభాతవార్త*




యస్.యస్.బి.యం ఖమ్మ ం జిల్లా అధ్యక్షుడు మందా సంజీవరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కమిటీ ముఖ్యఅతిథిగా యస్.యస్.బి.యం. వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మందా తిమోతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 20వ తేదీన ఖమ ్మం మయూరిసెంటర్ నుండి రఘునాథపాలెం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లా మండల బాధ్యులు, పాస్టర్లు, గౌరవ అధ్యక్షులు నేలాల బాలస్వామి కంచర్ల దయాకర్, ఇమ్మానియేలు, ప్రేమ్‌కుమార్, అభిషేక్, బోడా దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

## తెరాస కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ కృష్ణ

### జిల్లా అధ్యక్షులుగా ఎం.డి.వై.పాషా నియామకం

*ప్రభాతవార్త ఖమ్మం ఆగస్టు 29*



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంప్ ఆఫీస్‌లో నూతనంగా తెరాస కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ కృష్ణను, జిల్లా అధ్యక్షులుగా ఎం.డి.వై.పాషాను నియమిస్తూ నియామక పత్రాలను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీఆర్ఎస్ పార్టీ నగర అధ ్యక్షులు పగడాల నాగరాజు, తెరాస కార్మిక విభాగం గౌరవ అధ్యక్షులు కమర్తపు మురళి, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసి బిడ్డను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజెపిదే

*కారేపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త*

ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసిన ఘనత బిజేపి పార్టీకే దక్కుతుందని ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బి.ఎల్.వర్మ అన్నారు. సింగరేణి మండలం గుంపులగూడెం గ్రామంలో సోమవారం రాత్రి గిరిజన సంఘం సదస్సులో పాల్గొన్నారు. మంత్రి పర్యటన రెండు గంటలు ఆలస్యమైంది. మంత్రి రాక సందర్భంగా ఆదివాసీ గిరిజనులు తమ సాంప్రదాయ పద్ధతిలో కేంద్ర మంత్రికి స్వాగతం పలికారు. ఆదివాసీ కుటుంబం ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు వివరాలు తెలుసుకొని ఇంట్లో జొన్నరొట్టెలతో డిన్నర్ చేశారు. అనంతరం గిరిజన మహిళలు సాంప్రదాయ రీతిలో చేస్తున్న నృత్యాలను తిలకించారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

*ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 29*

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలకై ఆదేశించారు. బోనకల్లు మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన దారేపల్లి కృష్ణ తాను ఎస్సీ కులమునకు చెంది, డిగ్రీ విద్యార్హత కలిగి ఉన్నానని తనకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కార్‌లోన్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలకై ఎస్సీ కార్పొరేషన్ అధికారికి ఆదేశించారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెంకు చెందిన సుడిగాలి శేషగిరి తనకు తాళ్లచెరువు గ్రామ రెవెన్యూ పరిధిలో గల భూమిని పట్టాదారుపాసుపుస్తకంలో నమోచేయగలరని దరఖాస్తును ఇవ్వగా పరిశీలించి తగుచర్యల నిమిత్తం తిరుమలాయపాలెం తహాశీల్దారుకు ఆదేశించారు. ముత్యాలగూడెంకు చెందిన సుడిగాలి వీరమ్మ కూడా అదేవిధంగా తన



భూమిని పాస్‌పుస్తకంలో నమోదు చేయమని దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారిని తగు చర్యనిమిత్తం ఆదేశించారు. చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన దామెర్ల కుమారి తనకు ప్రభుత్వం వారు ఇచ్చిన ఇళ్ల పట్టాలోని ఫ్లాట్‌నెంబర్ 488 వేరొకరు ఆక్రమించుకున్నారని, తనకు తగిన న్యాయం చేయాలని సమర్పించిన దరఖాస్తును తగు చర్యనిమిత్తం అదనపు కలెక్టర్‌కు సూచించారు. తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన తండు వెంకన్న తన కుమారుడు బినేష్‌కి 8వ తరగతికి గురుకులంలో సీటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించాల్సిందిగా సంబంధిత అధికారిని ఆదేశించారు. ఖమ్మంరూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బొలినేని భూషమ్మ తమకు గుదిమళ్ల రెవెన్యూ పరిధిలో గల భూమిని గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద రోడ్డుకు ప్రభుత్వానికి ఇచ్చానని ఆ భూమికి సంబంధించిన అవార్డు ప్రకారం తనకు రావాల్సిన డబ్బు తనఖాతాలో జమ చేయాలని ఇచ్చిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యకై అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. గ్రీవెన్స్‌డేలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.మధుసూధన్, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 57 సంవత్సరాలు నిండిన 10లక్షల మంది పేదలకు నూతన పింఛన్లు

### ఆసరా పెన్షన్‌కార్డులను పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

*రఘునాథపాలెం ఆగస్టు 29 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గానికి కొత్తగా మంజూరైన పింఛన్ ధ్రువపత్రాలను సోమవారం రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పంపిణీ చేశారు. 57 సంవత్సరాలు పూర్తి అయిన వృద్ధులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇవ్వాలనే నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీలో భాగంగా సోమవారం ఖమ్మంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని



పాండురంగాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 2, 3, 4, 5, 6 డివిజన్‌ల లబ్ధిదారులకు ఆసర పెన్షన్ గుర్తింపు కార్డులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.200 ఇవ్వడానికే తీవ్ర ఇబ్బంది పడిన ఘటనలు నుంచి నేడు రూ.3వేల వరకు పెన్షన్‌లు ఇవ్వడం తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 57 సంవత్సరాలు నిండి 10లక్షలమంది పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆసరా పింఛన్లు అందిస్తుందన్నారు. ఖమ్మంలో ప్రస్తుతం 1.50లక్షల మందికి పెన్షన్ ఇస్తుండగా అదనంగా నేటి నుండి 49వేల మందికి కొత్తగా పెన్షన్‌లు ఇవ్వటం గర్వకారణమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకే దక్కిందన్నారు. డయాలసిస్ రోగులకు ఉచితంగా వైద్యం అందించటంతో పాటు వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం పట్ల స్వాగతిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని వర్గాల పేద ప్రజలకు ఆసరా పింఛన్లు అందించటం శుభపరిణామమని, ఇంతకు ముందు ఉన్న పింఛన్లకు అదనంగా నేడు 49వేల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయటం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఎంపీపీ గౌరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, తహాశీల్దార్లు నర్సింహారావు, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్ శారద, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు కమర్తపు మురళి, వెంకటేశ్వరరావు, జ్యోతిరెడ్డి, భారతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్లో మిర్చికి రికార్డు ధర

(మొదటి పేజీ తరువాయి)

రంగు మారిన మిర్చి రకానికి 14 నుండి 15వేల రూపాయల వరకు రేటు పలుకుతోంది. ఇదేవిధంగా ధరలు ఉంటే తమకు లాభం ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ధరలు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మద్దతు ధర కోసం పోరాడే రైతుకు ఎర్రబంగారం సిరులు కురిపిస్తుందని మార్కెట్ అధికారులు తెలిపారు. నాణ్యతతో ఉన్న మిర్చిని కొనుగోలు చేయడానికి ఖరీదుదారులు పోటీపడుతున్నారని చెప్పారు. ఏళ్లుగా మిర్చిని పండిస్తూనే ఉన్నప్పటికీ ఈ స్థాయి ధరను ఎప్పుడూ చూడలేదని మిర్చి రైతులు చెప్పుకొచ్చారు. నెలరోజుల క్రితం వరకు అకాల వర్షాలతో నట్టేట మునిగామని, చేతికొచ్చిన



పంట నీటిపాలు కావడంతో మిర్చి రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో వైరస్ సోకటంతో ఇంకొంత పంట నాశనం అయ్యిందన్నారు. ఎప్పటికీ ఇదే స్థాయిలో ధరలు ఉంటే మిర్చి రైతులకు కన్నీరే ఉండదని స్పష్టం చేశారు. నిత్యం ఒడిదుడుకుల నడుమ నలిగే మిర్చి రైతులు ఖమ్మం మార్కెట్లో పలికిన ధరను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ధర ఎల్లకాలం ఉండాలని రైతులు ఆశపడుతున్నారు.




## మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు29:*



నేడు మణుగూరు ఏరియా పీవీకాలనీ శ్రీకోదండరామాలయం, సీటైప్ లలితాఅమ్మవారి ఆలయంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు ఏరియా డీజీఎం(పర్స నల్) సలగల రమేష్ తెలిపారు. ఆయన సోమ వారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను వాడి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందని, అందులో భాగంగానే ఈ నెల 30వ తేదీన పీవీకాలనీ కోదండరామాలయంలో, 31వ తేదీన సీటైప్ శ్రీలలిత అమ్మవారి ఆలయంలో సింగరేణి యాజమాన్యం సింగరేణీయులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా తెలుగుభాష, జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు29:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూల్ నందు సోమవారం తెలుగుభాష, జాతీయక్రీడా దినోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటలపోటీ, డాన్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్ఎం స్వరూపారాణి, కళ్యాణి, వేణు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు

చెన్నారావుపేట, ఆగస్టు 29, ప్రభాతవార్త




పేద విద్యార్థులు, ప్రజల కోసం ఏర్పాటు చేసిన క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్య క్రమాలు నిర్వహిస్తామని క్లబ్ అధ్యక్షురాలు బండారి భార్గవి అన్నారు. ఈ మేరకు క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా 15వేల రూపాయల విలువగల కార్పేట్లు నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందించారు. అలాగే వారికి క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సంస్థ ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందివ్వడం జరిగిందన్నారు. అలాగే త్వరలోనే ఉప్పరపల్లి గ్రామంలో నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. కాగా గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి సహకరించిన నిర్వాహకులను పాఠశాల హెచ్ఎం ఫ్లోరెన్స్ సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. సంస్థ పూర్వ అధ్యక్షురాలు లావణ్య భవాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, రవికుమార్, మాధవి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణనాథున్ని పూజిద్దాం

**పర్యావరణాన్ని కాపాడుదాం**

**ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు మట్టి వినాయకుడే ముద్దు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



వినాయక చవితి రానే వచ్చింది. గణనాదుడిని సంబరాలు నిర్వహించడానికి ఊరు, వాడా సిద్ధమవుతున్నాయి. ప్రధమ పూజితులకి నవరాత్రులతో ఘనమైన పూజలు నిర్వహించి, గణేశుడి నిమజ్జోత్సవానికి అడుగులు వేయడానికి పల్లె, పట్టణం ఏకమవుతున్నాయి. ప్రతీ ఏడాది విఘ్నేశ్వర నవరాత్రులు మన ప్రాంతంలో అంగరంగ వైభవంగ నిర్వహిస్తారు. ఇదంతా ఓ ఎత్తయితే.... మనమందరం ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. వినాయకుడిని పూజిస్తున్న క్రమంలో 21 రకాల పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ పండగ ఆనవాయితీ అని చెప్ప వచ్చు. ప్రకృతిలో సహజ సిద్దంగా స్వచ్ఛమైన వాతావరణంలో లభ్యమయ్యే పలురకాల వృక్ష సంపదను మనమందరం శ్రీ వినాయక వ్రతపూజలో ఉపయోగిస్తాం. వీటి వలన మనకెంతో ఉపయోగం అనే విషయం మనమందరం తెలుసుకోవచ్చు. విఘ్నేశ్వరున్ని పూజిస్తున్న క్రమంలో ఎవరిస్థాయికి తగ్గట్టు వారు ప్రత్యేకంగా గణనాథున్ని కొలువు తీర్చి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ఈ నేపధ్యంలో మనుకు తెలిసో తెలియకో పర్యావరణానికి హాని చేసేలా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను ఉపయోగించడం వలన మన వంతుపాత్ర మనం పోషిస్తున్నామనే చెప్పాలి. ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ మరింత డెవలప్‌మెంట్ అవ్వడంతో పాటుగా, ప్రతీ ఒక్కరిలో ఆరోగ్య సంరక్షణ చిట్కాతో పాటుగా పర్యావణానికి మేలు చేసేలా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఆదేశాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మందస్తుగానే జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో అధికారులతో ,ప్రజాప్రతినిధులతో, స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులతో, రాజకీయ నాయకులతో, యువకులుతో మందస్తుగానే ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి మట్టి గణపతిని పూజించేలా పలు అవగాహన సదుస్సులు నిర్వహించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు ఉపయోగించిన రసాయనాల రంగుల వలన జలకాలుష్యం ఏర్పడుతుంది. ఈ నీటి వనరులను ప్రజలు ఉపయోగించడం వలన అనారోగ్య సమస్యలతో పాటుగా, పశువులు, చేపలు, పక్షులు, కప్పల ఉనికి ప్రశ్నార్ధకంగా మారే ప్రమాదం పొంచి ఉంది. అదే పర్యావరణానికి మేలు చేసే మట్టి గణనాథుని పూజించడం వలన మనమందరం పర్యావరణానికి మేలు చేసినవారమవుతాం. ఈ విగ్రాహాలను నిమజ్జోత్సవం చేయటం వలన సులభంగా నీటిలో కరుగుతాయి. సమస్త మానవాళికే కాదు, పశు పక్షాధులకు జల చర రాసుల మనుగడకు ఎటువంటి హాని ఉండదు. ప్రతీ ఒక్కరు తమ వంతు సామాజిక భాద్యతగా తమ తమ ప్రాంతాలలో విధిగా మట్టి గణపతిని పూజించి పర్యావరణ సంరక్షణలో భాగస్వామ్యం అవుదాం..

## కొండాపురం భూగర్భగనిలో ఉత్పత్తి ప్రక్రియకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా జీఎంతో టీబీజీకేఎస్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు29:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భగని నందు ఉత్పత్తి, ఉత్పాధకత ప్రక్రియకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీ నాయకులు జీఎం జి.వెంకటేశ్వరరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏరియా జీఎంతో టీబీజీకేఎస్ నాయకులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొండాపురం భూగర్భగని బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, కార్మికుల ప్రయోజనాల కొరకు పలురకాల అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కారుణ్యనియామకాల ద్వారా ఉద్యోగంలో చేరిన యువకార్మికులు నిర్ధేశించి మస్టర్లు పూర్తిచేసేందుకు 2, 3 మాసాలు పట్టే అవకాశామున్నందున వారికి ప్రత్యేక వెసులుబాటు కల్పించి రెగ్యులరైజేషన్‌కు దోహదపడాలని ఏరియా జీఎంను కోరారు. పెండింగ్‌లో ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పదోన్నతులు త్వరితగతిన భర్తీ చేయాలని, ఏరియాలో నూతన క్వార్టర్ల నిర్మాణం తదితర సమస్యలను వెంటనే పరిష్కారమయ్యేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలపై ఏరియా జీఎం సానుకూలంగా స్పందించారని కేపీయూజీ మైన్ యువకార్మికులు అధైర్యపడవద్దని టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు తెలిపారు. టీబీజీకేఎస్ కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, కోట శ్రీనివాసరావు, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, వర్మ, బానోత్‌కృష్ణ, అశోక్, కేపీయూజీ ఫిట్ సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బదిలీ ఉద్యోగులకు ఘనసన్మానం



**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగులు, అధికారులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా సన్మాన కార్యక్రమంను నిర్వహించారు. పిహెచ్‌సి డాక్టర్ రవికుమార్, ఉద్యోగులు లీలావతి, కరీనా, సీతల్‌సింగ్, ప్రేమలత తదితరులు ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో జరిగిన కార్యక్రమంలో బదిలీ అయిన అధికారులు, ఉద్యోగులను శాలువా కప్పి సన్మానం చేయగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ కరోనా సమయంలో భూపాలపల్లి పిహెచ్‌సి పరిధిలో విశిష్ట సేవలను అందించారని, వారు ఇతర ప్రాంతాలకు వెళ్లిన మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి, హెచ్ఎస్ బృందా, నవీనా, సరోజ, స్వప్న, స్వాతి, చంద్రకళ, రమ, ప్రభాకర్, రాజు, రూపేష్, గీత, తదితరులు పాల్గొన్నారు.

## 560 మందికి అసరా పింఛన్లు మంజూరు

**కరకగూడెం ఎంపిడీవో శ్రీను**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలానికి 57 సంవత్స రాలు నిండిన వారికి 560 నూతన ఆసరా పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపిడీవో శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమ వారం కరకగూడెం ఎంపిడీవో కార్యాలయంలో మాట్లా డారు. లబ్ది దారుల మంజూరు జాబితాను గ్రామ పంచా యతీ కార్యదర్శులకు అందజేయడం జరిగిం దన్నారు. త్వరలోనే ఆసరా లబ్ది దారులకు ప్రభుత్వం జారీచేసిన ఆసరా గుర్తింపు కార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘర్షణకు పాల్పడిన 12 మందిపై కేసునమోదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని సుజ్ఞానపురం గ్రామంలో ఇరువర్గాలకు మధ్య జరిగిన ఘర్షణలో 12 మందిపై దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేశారు. గ్రామంలో గుడుంబా అమ్మకాలపై రాంజీ, హరిబాబులకు చెందిన ఇరు వర్గాలు ఘర్షణకు దిగి భౌతిక దాడులకు పాల్పడడంతో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి ఫిర్యాదు చేస్తున్నారు.

## సోషల్ మీడియా ఇంచార్జీగా కరుణాకర్‌రావు

**భూపాలపల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి పట్టణ సోషల్ మీడియా ఇంచార్జీగా పొలసాని కరుణాకర్‌రావును తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు యాంసాని నాగరాజు నియమించినట్లు తెలిపారు. తన నియామకంకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేసీఆర్ హామీలు నీటి మీద రాతలు

## మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి



**కూసుమంచి ఆగస్టు 29 ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ నీటిమీద రాతలని కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి అన్నారు. సోమవారం కూసుమంచిలో గత నెలరోజులు పైగా ధర్నా నిర్వహిస్తున్న విఆర్ఏలు ఖమ ్మం నుండి సత్తుపల్లి వెళ్తున్న ఆమెను మార్గమధ్యలో విఆర్ఏలు కూసుమంచి వద్ద ఆపి ఆమెకు తమ గోడును విన్నవించుకున్నారు. కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన పేస్కేల్ జి.ఒ.ను అమలు చేయాలంటూ ఎన్నో సార్లు వినతిపత్రాలు ఇచ్చామని, ఆయన పట్టించుకోకపోవడంతో ధర్నాకు దిగామని, ఇప్పటికి సుమారు 40 రోజులు కావస్తున్నా ఉలుకు, పలుకు లేదని తమ సమస్యపై రేణుకాచౌదరిని స్పందించాలని కోరగా ఆమె తప్పకుండా వారి సమ్మెకు మద్దతు తెలుపుతానని, భవిష్యత్తులో చేసే ప్రత్యక్ష పోరాటానికి తమ పార్టీ ఖచ్చితంగా మద్దతు తెలుపుతుందని ఆమె అన్నారు. కేసీఆర్ హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ఆయనకు కొత్త కాదని విమర్శించారు. చిన్న ఉద్యోగులు అయిన విఆర్ఏలను ఇబ్బంది పెట్టడం ముఖ్యమంత్రికి భావ్యం కాదని ఆమె అన్నారు. ఆమెవెంట టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి, ఎం.డి.ఖలీమ్‌లు పాల్గొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు దారా శ్రీనివాసరావు, అన్వర్, గుడ్ల రమేష్, రవి, వీరబాబు, శ్రీను, కాంతారావు, నాగమణి, హసీనా, రాజేశ్వరి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు

**ముదిగొండ,ఆగస్టు 29, ప్రభాతవార్త :**



మండంలోని పమ్మి గ్రామంలో ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా అనే శీర్షికతో వారనత ఒక కథనాన్ని ప్రచూ రించగా కి ఆర్డీవో స్పందించి సమగ్ర విచారణ చేయమని తహాశీల్దార్‌నీ ఆదేశించారు. తహాశీల్దార్ తమ రెవిన్యూ సిబ్బందిని ఘటన స్థలానికి సోమవారం రోజున పంపించగా, గ్రామస్థులు ఆరోపిస్తున్నట్లు ప్రభుత్వ స్థలాన్ని కొంత మంది రియాక్టర్లు కబ్జా చేసి తప్పుడు ధృవపత్రాలు సృష్టించినట్లు వచ్చిన ఆరోపణలను రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉషారాణి, సర్వేయర్ ఉష పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు పట్టా ఉన్నటువంటి కొంత భూమిని కొనుగోలు చేసి దానిని చదును చేయిస్తుండగా ఆ భూమికి ఆను కొని ప్రభుత్వ భూమి ఉన్నందున గ్రామస్తులు ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించుకున్నారని ఆరోపణలు చేశారు. సర్వేయర్ సర్వే చేసి ప్రభుత్వ భూమిలోకి పట్టాదారులు రాలేదని చెప్పారు. ప్రభుత్వ భూమికి హద్దులు పెట్టారు. ప్రభుత్వ భూమిని ఎవ్వరు ఆక్రమించుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ సర్వే నివేదికను ఆర్డీవోకి అందజేస్తామని తెలిపారు. గ్రామస్తులు మాత్రం సర్వే నివేదికపై అసంతృప్తిగా ఉన్నారు.

## మద్దులపల్లిలో క్రీడా ప్రాంగణం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం మద్దులపల్లిలో క్రీడా ప్రాంగణంకు సంబంధించిన పనులను చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీనుయాదవ్ సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపి గౌతమ్‌కు లిఖితపూర్వకంగా విన్నవించారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా గుర్తించిన భూమిలో క్రీడా ప్రాంగణంకు సంబంధించిన పనులను 2నెలల నుండి చేపట్టకపోవడంపై ఆవేదన వెల్లిబుచ్చారు. అట్టి భూమిని మరికొందరు ఆక్రమించుకునేందుకు పూనుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ విషయమై అధికారులు దృష్టిసారించి తక్షణమే ప్రాంగణం పనులను చేపట్టి పూర్తి చేయాలని, ఆ భూమిని ఆక్రమించకుండా నివారించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సంబంధిత మండల అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణులను కలెక్టర్‌కు శ్రీను యాదవ్ వివరించారు. దీంతో కలెక్టర్ స్పందించి సత్వరమే పనులు ప్రారంభించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేసిన్నట్లు శ్రీనుయాదవ్ విలేకరులకు తెలిపారు. ప్రాంగణం ఏర్పాటుతో క్రీడాకారులకు ఎంతగానో ప్రయోజనం కలగనుందని తెలిపారు.

## బీమా చెక్కుల అందజేత



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**

డీసీసీబిలో పంట రుణాలు తీసుకోని వివిధ కారణల చేత మరణించిన రైతు కుటుంబాలకు అ బ్యాంకు ద్వార అందే ఇన్స్యూరేన్సు నగదును చెక్కుల రూపంలో అందజేస్తున్నట్లు డీసీసీబీ బ్యాంకు మేనేజర్ నామ నాగరాజు, సీఈఓ హరిప్రసాద్‌లు తెలిపారు. ఈ చెక్కులను సోమవారం సీఏసీఎస్ చైర్మన్ మెట్ల రామకృష్ణ చేతుల మీదుగా బాధిత కుటుంబాలైన బానోత్ కిషన్, దారవత్ మస్సు ర్, యదళ్లపల్లి కిరన్‌కుమార్, బానోత్ ఇంద్రా, దరావత్ నీలా, యదళ్ళపల్లి ఎర్రయ్యలకు రూ.50 వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు.

## ఘనంగా ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**

పట్టణంలోని ముస్లీం మైనార్టీ గురుకుల పాఠశాలలో హాకీ మంత్రికుడు మేజర్ ద్యాన్ చంద్ జయంతి వేడుకలను సోమవారం పీఈటీ నజీముద్దీ న్ అధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ భీమునపల్లి కృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అయన చిత్రపటానికి పూలమాల వేసి 100 జాతీయ జెండాను అవిష్కరించి అయన ఘన నివాళిలను అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, హాకీ క్రిడలో తనదైన ఆటను ప్రదరి ్శంచి దేశానికి ఐదు సార్లు ఒలంపిక్స్‌లో గోల్డ్ మెడల్ ్సను అందించటంలో ప్రత్యేక పాత్రను పోషించాడాన్నరు. దీనికి గుర్తుగా దేశం అయన జయంతిని క్రీడా దినోత్స ంగ గుర్తించదన్నారు. దీంతోపాటు అయనకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ద్రోణాచార అవార్డును అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోర్డినేటర్ గాంధీ, ఉపాధ్యాయులు యాదగిరి, కుమారస్వామి, వినోద్, దేవి, భాగ్యలక్ష్మి, సంధ్య, రేహాన, తబుస్సు ము, దేవమణి, ముజాహత్, రామకృష్ణ, నౌసీన్ తదితరలు పాల్గొన్నారు.



## ఏజీఎంకు ఘన సన్మానం

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**

ఏజీఎం పర్స నల్ కార్పోరేట్‌లో పనిచేస్తున్న వెంకటేశ్వరరావుకు సోమవారం జీఎం కార్యాలయలంలో జీఎం షాలేం రాజు అధ్వర్యంలో సాలువాలు కప్పి, పూలమాల వేసి అయను ఘనంగ సన్మానించారు. ఈ మేరకు జీఎం మాట్లాడుతూ, సింగరేణిలో సుదీర్ఘకాలం అంకితభావంతో పనిచేస్తు అందంరి మన్నమలను పొందిన వెంకటేశ్వరరావు సేవలు మరువలేనివన్నారు. అయన శేషజీవితం అయురారోగ్యాలతో ఉండాలని అ భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి శ్రీనువాసు, ఏజీఎం ఈఅండ్ఎం ప్రభాకరావు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్స నల్ జివి మోహన్‌రావు, ఇతర అధికారలు పాల్గొన్నారు.

## నేడు ఇల్లందు బందుకు పిలుపు నిచ్చిన ఎన్డీ

**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**

ఇల్లందును రెవిన్యూ డివిజన్‌గా మార్చి కొమారారం, బోడు పంచాయతీలను ఇతర పంచాయతీలను కలుపుకోని ప్రత్యే మండాలుగా గురి ్తంచాలని డిమాండ్ చేస్తు ఎన్డీ అధ్వర్యంలో నేడు పట్టణ, కొమరారం, బోడు పంచాయతీల బందుకు పిలుపునిచ్చినట్లు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ ్వరరావు తెలిపారు. ఈ బంద్‌కు




## ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి



**టేకులపల్లి,ఆగస్టు29 ప్రభాతవార్త:**

వరి పంటకు ఖర్చులు తగ్గించుకునే విధంగా ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో వరిని డ్రీమ్ సిడర్, వెదజల్లె పద్ధతితో రైతులు అధిక దిగుబడి సాదించవచ్చుని ఇల్లందు వ్యవసాయ సహాయ సచాలకులు వాసవిరాణి అన్నారు. సోమవారం బేతంపూడి గ్రామంలో ఆశోక్ అనే రైతు రెండు ఎకరాల మాగాణి రెండు ఎకరాల మాగాణిలో వరిని వెదజల్లె పద్ధతిలో వేసేందుకు సలహాలు సూచనలు అందించారు. ఆనంతరం డ్రమ్ సిడర్‌తో వేసిన పోలంలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బ్యాగులు,నోట్ పుస్తకాలు వితరణ



**టేకులపల్లి,ఆగస్టు29 ప్రభాతవార్త:**

మండలంలోని టేకులపల్లిచ లచ్చతండా, సింగ్యాతండాలో ఉన్న 150మంది పాఠశాల విద్యార్థులకు రీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోటు పుస్తకాలు, జామెట్రి బాక్సులు, పెన్నులు సోమవారం వితరణగా అందజేశారు. కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, గోల్యతండా సర్పంచ్ బోడ నిరోషా, దాసుతండా సర్పంచ్ ప్రియాంక, రీడ్ ఫౌండేషన్ అద్యక్షులు బోడ గన్న, శ్రీనివాస్, రవిరాజ్, రమేష్, రవీందర్, రవి చౌహన్, నరేష్, మార్లపాటి లక్ష్మి చైర్మన్ వీరస్వామి, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, విద్యాకమిటీ చైర్మన్లు ,గ్రామస్తులు, గ్రామస్తులు, రవి, ద్వాలియా, మంగీలాల్ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదం



**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**

జాతీయ క్రిడా దినోత్స వం సందర్భంగ సింగరేణి గ్రౌండ్‌లో మున్సిపల్‌శాఖ అధ్వర్యంలో చైర్మన్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు మున్సిపల్ కమీషనర్ ఆంకుషావలి సహకారంతో ప్రెస్, ఫారెస్టు, మున్సిపల్ శాఖలతో క్రికెట్ పోటీలను నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ క్రీడలను తిలకించేదుకు వచ్చిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ క్రిడాకారులను ఉద్దే శించి మాట్లాడుతూ, క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. మూడు విభాగాలతో ఇంతచక్కటి పోటీలను నిర్వహించటం పట్ల వారిని ప్రత్యేకంగ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ దిండిగా రాజేందర్, ఎఫ్‌డీఓ నీరజ్, ఎఫ్ఆర్ఓ నాగేశ్వరరావు, రెండు ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు గుర్రం రాజేష్, శ్రావణ్‌రెడ్డిలతోపాటు, ప్రెస్‌క్లబ్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఫారెస్టు సిబ్బంది, పాల్గొన్నారు. ఈ క్రీడలకు పీఈటీ నజీముద్దీన్

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



దమ్మపేట, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సరోజనాపురంలో గల ప్రాథమిక పాఠశాలలోని 28 మంది విద్యార్థులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ట్రస్ట్ ఫౌండర్, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకల్ల సుధారాణి పిల్లలకు బ్యాగ్‌లు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల స్థాయి నుండి కష్టపడి చదవాలని అప్పుడు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. బడిఈడు పిల్లలను పాఠశాలకు పంపాలని, పనులకు తోలకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్యుతరావు, విద్యార్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి



దమ్మపేట, ప్రభాతవార్త:
ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్ఐ శ్రావణ్‌కుమార్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద వాహన దారులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. రోడ్డు ప్రమాద సమయంలో చాలామంది హెల్మెట్ ధరించక పోవడం వలన ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్‌ను బరువుగా కాకుండా బాధ్యతగా బావించాలని తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరగాళ్ళు మాయ మాటలు చెప్పి బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని వీటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

## మారుతీనగర్ కాలనీలో కార్డన్ సర్చ్



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:
స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో సోమవారం ఉదయం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. స్థానిక సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో కాలనీలో ప్రతీ ఇంటిని సోదాలు నిర్వహించి వివరాలు సేకరించారు. అనుమానిత వ్యక్తులను ఆరా తీశారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులను పరిశీలించారు. ద్విచక్రవాహనాలు, వాటి కాగితాలను పరిశీలించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా చిన్న పిల్లల అక్రమ రవాణా, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్ఐ శ్రావణ్‌కుమార్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 36వ రోజుకు చేరిన విఆర్ఏల సమ్మె



అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:
పలు డిమాండ్ల సాధనకై విఆర్ఎలు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 36వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం నుండి ప్రదర్శనగా విఆర్ఎలు స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌కు చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తమ డిమాండ్‌లకు సంబంధించిన వినతిపత్రాన్ని ఉంచారు. అనంతరం వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ఇచ్చిన హామీ మేరకు విఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, విఆర్ఎల వారసులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంగా జె నాగేశ్వరావు, ఊకే రమేష , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి వేడుకలు ముస్తాబౌతున్న మండపాలు



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:
ఈనెల 31న వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే నవరాత్రి ఉత్సవాలకు మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు ఆలయాల వద్ద నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గల శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం విద్యుత్ దీపాళతో శోభాయమానంగా అలంకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ నుండి బస్టాండ్ ఇన్‌గేట్ వరకూ పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. కాగా నవరాత్రి వేడుకలను కమిటీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసు ంది.

## ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలి:ఎస్ఐ




దమ్మపేట, ప్రభాతవార్త:
ఈనెల 31వ తేదీ నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ సూచించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండపాలు ఏర్పాటు చేసుకునే పలువురితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు పోలీస్, విద్యుత్ శాఖ అధికారుల తప్పనిసరిగా తీసుకోవాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ఉత్సవాలు జరుపుకోవాలని, నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకొని భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.

## జీవ వైవిధ్య అభివృద్ధి కార్యక్రమం

అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త
ఐటిసి బంగారు భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా యూత్ డెవలప్‌మెంట్ ఆఫ్ పీపుల్ ఆర్గనైజేషన్‌ఆధ్వర్యంలో జీవవైవిధ్య అభివృద్ధి కొరకు ఐదు వందల పలు రకాల పండ్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయితీలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ కోఆర్డినేటర్ నాగేందర్ మాట్లాడుతూ అంతరించి పోతున్న జీవజాతులను సంరక్షించుకునేందుకు గ్రామాలతో పాటు వ్యవసాయ క్షేత్రాలలో రైతులు పండ్ల మొక్కలను నాటాలని, మొక్కల పెంపకం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గటంతో పాటు జీవజాతులను రక్షించుకున్న వారమవుతామని, జీవ వైవిధ్యం పెరగటం వల్ల మంచి వాతావరణంతో పాటు ఆరోగ్యం, దీర్ఘకాలిక ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిరంజీవి, యం.పి.పి సున్నం లలిత, సెక్రటరీ ప్రశాంత్,సంస్థ సిబ్బంది రమేష్, నాగరాజు, నాగేంద్ర, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## జోనల్ క్రీడలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



దమ్మపేట రూరల్ ,ఆగష్టు29 ప్రభాతవార్త :
ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు పరిధిలో ఉన్న మండలంలో ఉన్న చీపురుగూడెం, అంకంపాలెం, పార్కలగండి,పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు పార్కలగండిలో త్వరలో నిర్వహించనున్న జోనల్‌స్థాయి క్రీడలకు పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల పిఇటి నాగమణి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఆటలపోటీలలో ముందంజలో ఉంటారనడానికి జోనల్ స్థాయి క్రీడలకు ఎంపిక కావడమే నిదర్శనం అన్నారు. కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ మొదలగు క్రీడలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరచి ప్రథమస్థానంలో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 35 మంది విద్యార్థులు పోటీలకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఐతే పార్కలగండిలో జరిగే జోనల్ స్థాయి క్రీడలకు పార్కలగండి సర్పంచ్ కొర్సా సాగర్ నేతృత్వంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా ధర్మా ఇప్పటికే ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమాలకు అతిరథమహారథులు హాజరుకానున్నట్లు తెలిపారు.

## కర్మాగారాన్ని తనిఖీ చేసిన జిల్లా తూనికల అధికారి



దమ్మపేట, ఆగష్టు 29 ప్రభాతవార్త:
మండల పరిధిలోని అప్పారావుపేట పామాయిల్ కర్మాగారాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తూనికలు, కొలతల అధికారి మనోహర్ సందర్శించి తనిఖీలు చేశారు. కర్మాగారంలో గల రెండు ఎలక్ట్రానిక్ కాటాలను పరిశీలించారు. అనంతరం వాటిమీద స్టాంపింగ్‌లు వేశారు. తూకపు రాళ్ళను పెట్టి చెక్ చేసి కాటాలను సీలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మాగారంలో గల తూకాలలో ఎటువంటి అవకతవకలు లేవని ధృవీకరించారు. అనంతరం మండలపల్లిలో బాలాజీ కాటాను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ కల్యాణ్‌గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్‌డిపిఓ

అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త:




స్థానిక పోలీస్ స్టేషన్‌ను పాల్వంచ ఎస్‌డిపిఓ సత్యనారాయణ సోమవారం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని కేసుల వివరాలను, రికార్డులను ఇతర వివరాలను పరిశీలించారు. స్థానిక సిఐ బాలకృష్ణతో పాటు సర్కిల్ పరిధిలోని లా అండ్ ఆర్డర్‌పై ఆరా తీశారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*కారేపల్లి, ఆగష్టు 29,ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి వాంకుడోతు జగన్ అన్నారు. సింగరేణి మండలం గుంపెల్లగూడంలో సోమవారం దళితబంధు యూనిట్‌కు ఎంపికైనా దుర్గా టెంట్ హౌజ్ లబ్ధిదారుడు ఎర్రబల్లి శ్రీను జడ్పిటిసితోపాటు సింగరేణి ఎంపిటిసి జడల వసంత, గుంపెల్లగూడెం సర్పంచ్ గుగులోతు రాములునాయక్ ప్రారంభించారు. పూజారి కొండపల్లి శ్రీనివాసరావు గణపతి పూజ చేసారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులరి ్పంచారు ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ దళిత కుటుంబాలు ఆర్ధిక పరంగా బలపడేక్రమంలో ప్రభుత్వం దళితబందు పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు యూనిట్ పొందిన లబ్దిదారులు తాము నిర్వహించే వాటిని సరైన పద్దతిలో పర్యవేక్షించటంతో పాటు వాటి ప్రయోజనాలను పొందాలన్నారు తెరాస ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలుచేయడం తోపాటు కళ్యాణలక్ష్మీ, షాదీముబార్, ఆసరా పించన్లను అందజేస్తుం దన్నారు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర ్పంచ్ ఎర్రబెల్లి దుర్గా శ్రీనివాస్, డంకెన రవీందర్, రామకిష్ణ, సైదులు, మంగీలాల్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## వైరాలో రేణుకాచౌదరికి ఘనస్వాగతం

*వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:*



సత్తుపల్లి ప్రజాగర్జనకు వెళుతున్న కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరికి వైరాలోని స్థానిక మధిర క్రాస్ రోడ్డు నందు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ కార్యదర్శి పైడిపల్లి కిషోర్, బోనకల్ మండల కాంగ్రేస్ అధ్యక్షులు బంధం నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, రేచర్ల నాగేశ్వరరావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, వెంపటి రంగారావు, పానెం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, కట్ల శ్రీకాంత్, రేచర్ల పుల్లయ్య, జుంజునూరి నాగరాజు, తుమ్మలగిరి, వైరా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గుడిమల్ల భాస్కర్, యామాల భాస్కర్, యామాల కిరణ్, బండ్ల కృష్ణ, షేక్ మోహిన్, తాళ్ళూరి రాఘవేంద్రరావు, కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి నివాళులు

*వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలో వార్డుల్లో పలువురికి నాయకులు నివాళులు అర్పించారు. 3వ వార్డులో బొర్రా గోవిందరావు సతీమణి బొర్రా లక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1వ వార్డులో దేవిశెట్టి సైదులు తల్లి అయిన అన్నపూర్ణ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా 14వ వార్డులో పాత తండాలో బానోతు టీక్యా పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్, వైరా మండల రైతుబంధు సమితి అధ్యక్షులు మిట్టపల్లి నాగి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, రామాలయ కమిటీ చైర్మన్ పోలా శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పసుపులేటి మోహన్‌రావు, సూర్యదేవర శ్రీధర్, మరికంటి శివ, ఐలూరు మోహన్‌రెడినడ, జాలాది రామకృష్ణ, శ్రీనివాసరావు, బొర్రా రవి, గున్నాల సురేష్, నిమ్మల శ్రీకాంత్, పోతగాని భాను, నాగు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం హైస్కూల్‌కు స్పోర్ట్స్ కిట్స్ వితరణ

*వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:*




గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ముగ్గురికి రూ.6వేలు ఆర్థిక సహాయాన్ని డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు. లయన్ కొమ్మినేని భారతి, శివప్రసాద్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా రూ.10వేలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ నోట్ బుక్స్‌ని సిరిపురం హైస్కూల్ నందు అందించారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్ అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ వలన ఆరోగ్యం, ఏకాగ్రత పోటీతత్వం, స్నేహభావం వెలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, ట్రెజరర్ గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ మట్టూరి ప్రసూనాంబ, మచ్చా బుజ్జి, మట్టూరి కృష్ణారావు, గోపాల్‌కృష్ణ, స్కూల్ పిఈటి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



*కారేపల్లి, ఆగష్టు 29, ప్రబాతవార్త*

ఐటిడిఎ భద్రాచలం పరిదిలోని సింగరేణి,కామేపల్లి,ఏన్కూరు మండలాల స్తాయి క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్తాయిలో ఎంపిక చేసేందుకు సోమవారం ఎంపిక నిర్వహించారు. ఎంపికైన బాలబాలికలు వాలీబాల్, ఫుట్‌బాల్, క్యారమ్స్, చెస్, కబడ్డీ, ఖోఖో పోటీలలో పాల్గొనే క్రీడాకారులను జిల్లా స్తాయి పోటీలకు ఎంపిక నిర్వహిస్తారని కన్వీనర్ డి నామా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి నెహ్రూ, పిఇటి శ్రీరామ్, వీరన్న, సుస్మిత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రామకృష్ణను పరామర్శించిన ఎంపిడివో

*వైరారూరల్,ఆగస్ట్29,ప్రభాతవార్త:*



వైరా మండలం తాటిపూడి గ్రామంలో రామకృష్ణకు డెంగ్యూ వచ్చిందని తెలుసుకొని రామకృష్ణ ఇంటికి వెళ్లి రామకృష్ణ ఆరోగ్యం వివరాలు తెలుసుకొని సీజనల్, వైరల్ ఫివర్, డెంగ్యూ, మలేరియా జ్వరాల నుండి జాగ్రత్త ఉండాలని, మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏ మాత్రం ఆరోగ్యం సహకరించకపోయినా గ్రామపంచాయతీ వారికి గాని, గ్రామంలో ఉన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సిబ్బందికి తెలియజేయాలని వైరా ఎంపిడివో వెంకటపతిరాజు గ్రామస్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వేణు, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, జ్యోతి, ఆశా వర్కర్స్ ఝాన్సి, పంచాయతీ సిబ్బంది వెంకటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

## తెలుగు భాష అతి ప్రాచీనమైన భాష: చింతోజు



*వైరా,ఆగస్ట్29,ప్రభాతవార్త:*

తెలుగు భాష అతి ప్రాచీనమైన భాష అని, దానికి ఎంతో ఆదరణ గుర్తింపు ఉందని, అదేవిధంగా భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడటానికి కారణంతెలుగే అని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యానికి కృషి చేసిన గిడుగు రామ్మూర్తి యొక్క సేవలను కొనియాడుతూ కాలేజీలో తెలుగు బోధించే ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వెంకటేష్, పెనుగొండ ఉపేంద్రరావు, ప్రిన్సిపాల్ ఏవి.రత్నమాల, శివకుమారి, పి.శ్రీదేవి, ఎం.అనిలా కుమారి, బి.అరుణ, ఎన్ఎం.ఈశ్వరి, ఎస్.స్వప్న, కె.కుసుమ, వి.సత్యకుమారి, జి.సుధా, ఎం.శ్వేత, కె.ప్రమీలరాణి, పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు ఏర్పాటుచేయాలని వినతి

*కారేపల్లి, ఆగష్టు 29,ప్రభాతవార్త*



కారేపల్లిలో స్తానిక బస్టాండ్ సెంటర్ వద్ద పబ్లిక్ మరుగుదొడ్లను ఏర్పాటుచేయాలని కోరుతూ హ్యూమన్ రైట్స్ జిల్లా అద్యక్షులు ఎస్‌కె షరీఫ్ పాషా, ఎంపిడివో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేసారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు రాకపోకలు కొనసాగిస్తూ ఉంటారని ప్రజామరుగుదోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ వినతిపత్రంలో తెలిపారు దీనికి సంబందించి ఎంపిడివో మాట్లాడుతూ మాదారం డోలమైట్ మైన్ యాజమాన్యం పబ్లిక టయిలెట్లఏర్పాటు కోసం సహకారం అందిస్తుందని త్వరలోనే వాటి ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి



*కారేపల్లి, ఆగష్టు 29,ప్రభాతవార్త*

ప్రతి నిత్యం యువకులు తమ ఆరోగ్య పరిరక్షణతోపాటు మానసిక ఉల్లాసానికి క్రీడలను నేరు ్చకోవాలని తెరాస యూత్ నాయకులు అజ్మీర యుగందర్ అన్నారు. క్రీడా దినోత్సవం సందర్బంగా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ తనయుడు ఇన్‌కంటాక్స్ కమీషనర్ జీవన్‌లాల్ సలహామేరకు సోమవారం కారేపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా క్రీడాసామాగ్రిని పంపిణీ చేసారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారులు ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు నేడు యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సక్రమైన మార్గంలో జీవించేందుకు తమ ప్రతిభా పాటవాలను క్రీడల్లో ప్రదర్శించాలన్నారు ఈ కార్యక్రమంలో సంగరేణి సర్పంచ ఆదెర్ల స్రవంతి, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మైనార్టి సెల్ అధ్యక్షులు షేక్ మజీద్‌పాషా, తొగర శ్రీను, భూక్యా వీరన్న, బానోతు కల్యాణ , వేణు, గోపి, రామకిష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభించిన సర్పంచ్, ఎంపిపి



*కారేపల్లి, ఆగష్టు 29, ప్రబాతవార్త*

సింగరేణి మండలం పాతకమలాపురం పరిధిలోగల సిసి రోడ్డు పనులను సోమవారం కమలాపురం సర్పంచ్ పద్మా మంగ్యానాయక్, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు పాండ్యానాయక్, మండల రైతు బందు కన్వీనర్ గుగులోతు శ్రీను, సింగరేణి సంత ఆలయచైర్మన్ మల్లెల నాగేశ్వరరావు పనులు ప్రారంభించారు. వైరా శాసనసభ్యులు లావుడ్యారాములు నాయక్ కృషితో సిసి రహదారి పనులకు నిధులు మంజూరి అయ్యాయని అన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతర రహదారులకు సిసి రోడ్లు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నమన్నారు పంచాయతీలలో జరిగే అబివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విత్తన గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో..**
**కల్లూరు మండల కేంద్రంలో విత్తన గణపతి మట్టి ఉచిత విగ్రహాల పంపిణీ**
**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..**



*కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త*

టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన ఉచిత విత్తన గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండల కేంద్రంలో ఉచిత విత్తన గణపతి విగ్రహాలను జిల్లా సిపి విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి పంపిణీ



చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ సనాతన సాంప్రదాయంలో ప్రతి పండుగ ప్రకృతి నుంచి పుట్టిందన్నారు. అన్ని మతాల వారు, కులాలకు అతీతంగా ఏకమై సంఘటితం కావాలనే ఉద్దేశ్యంతో ఉద్యమకారులు ఎన్నుకున్న మార్గమే ఈ గణేష్ ఉత్సవాలు అని, పర్యావరణానికి కొత్త శక్తినిచ్చే శక్తి తనయుని ఉత్సవం వినాయకచవితి అని ఇటువంటి పండుగ నాడు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తయారైన విగ్రహాలు రసాయన రంగులతో ముస్తాబైన మూర్తులను పూజించడం కన్నా మట్టి



వినాయకుడి మహావినాయకుడన్న స్పృహ అందరిలో రావాలని, విత్తన గణపతి విశేష గణపతి అని నిశ్చయానికి రావాలని ప్రతి ఒక్కరు తొమ్మిది రోజులు విత్తన గణపతిని పూజించడం విత్తన గణపతితో పండుగ నిర్వహించడం వలన తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకుడు మరో పది రోజుల్లో మొక్కగా మొలుస్తాడని అన్నారు. అందుకే విత్తన గణపతి మట్టి విగ్రహాలు ఉచిత పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను



పంపిణీ చేశారు. ఆడపడచులకు పెళ్ళికానుక చీరను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఎంపిఓ వీరస్వామి, కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, యూత్ కమిటి అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, రైతు



సమన్వయ కమిటీ కన్వీనర్ పసుమర్తి చందర్‌రావు, పంచాయితీ సెక్రటరి కృష్ణారావు, కాటంనేని వెంకటేశ్వరరావు, బోబోలు లక్ష్మణరావు, ఏనుగుల అంజి, ఎంపిటిసి కొండూరు కిరణ్‌కుమార్, వార్డు సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ ఉత్సవాల భూమిపూజ



*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రులను పురస్కరించుకొని సత్తుపల్లి గ్రేటర్ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి జగదీష్ కుమార్, మాజీ గవర్నర్ పోలీస్ స్టేషన్ కుమార్, అధ్యక్షులు అత్తులూరి పురుషోత్తమరావు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం సహకారంతో వాసవి క్లబ్ నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో అందరూ పాల్గొని ఈ నవరాత్రి మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వందనపు సత్యనారాయణ, గుడిమెట్ల గాంధీ, రతికంటి సత్యబాబు, వనమా వాసు, మల్లూరు అంకం రాజు, నడిపల్లి లక్ష్మీనారాయణ, గుడిమెట్ల ప్రసాద్, కన్లబ్ కార్యదర్శి పత్తి ప్రసాద్, కోశాధికారి పసుమర్తి నాగేశ్వరరావు, రామకృష్ణ, సత్యనారాయణ, సాంబశివ గుప్తా, పోకూరి కృష్ణ ప్రసాద్, గుండు శ్రీనివాసరావు, రతికంటి సత్యనారాయణ, కిషాన్ గుప్తా, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజించండి: ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతులను ఏర్పాటు చేసుకొని పూజలు చేసి పర్యావరణాన్ని పరిక్షించండి అని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. సత్తుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం టీఆర్ఎస్ రాజ్య సభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా చేపట్టిన ఉచిత విత్తన గణపతి విగ్రహాలను సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ విత్తన గణపతి ప్రతులను స్వచ్ఛమైన మట్టి, కొబ్బరి, నాచు ( కో కొ ఫౌడర్) వాడుతూ ప్రతిమలను తయారు చేశారని, గణేష్ ప్రతిమలతో పాటు వివిధ రకాల విత్తనాలను మట్టిలలో పొందు పరిచారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయ సాధనలో భాగంగా హరిత తెలంగాణ సాధనలో చింత,వేప, చెట్లను



ఎరువుగా పెంచాలనే సీఎం కోరిక మేరకు విత్తనాలతో కూడిన మట్టి గణనాధులను తయారు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫౌడర్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, మట్టి విగ్రహాలను పూజించడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రరావు, కమిషన్ కోడూరి సుజాత, [illegible] శ్రీనివాసరావు, డీసీసీబీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, రైతు కమిటీ కన్వీనర్ గాదె సత్యం, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, మల్లూరు పద్మావతి అంకం రాజు, అద్దంకి అనీల్, మందపాటి పద్మావతి జ్యోతి తదితర కౌన్సిలర్‌లతో పాటు టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే. రఫీ, మల్లూరి అకం రాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## కిష్టారం ఓసీలో గణపతి విగ్రహాలు పంపిణీ



*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం ఓసీ ఉద్యోగులకు గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కిష్టారం ఓసీ పీవో ఎం.వి నర్సింహారావు , మేనేజర్ కె. వెంకటేశ్వర్లు హాజరై విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల పురష్కరించుకొని ఈ మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందని, మనమంతా మట్టి గణపతి విగ్రహాలను పూచించుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి గోపి కిషోర్, పీఇ శ్రీనివాస్. టీబీజీకెఎస్ ఫిట్ సెక్రటరీ మురళీకృష్ణ, సంక్షేమాధికారి విజయ్ సంధీప్, ఓఎస్ రమేష్ నాయక్,ఉద్యోగులు తదితనేలే పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ అందుకున్న నభారత్ విద్యార్థి




*సత్తుపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త:*

కేయూ 22వ స్నాతకోత్సవంలో ఎంఎస్‌సీలో గోల్డ్‌మెడల్ సాధించిన నవభారత్ విద్యార్థి రంగు క్రాంతి కుమార్‌ధ్వని శాస్త్ర సాంకేతిక పద్ధతులను ఉపయోగించి సముద్రంలో ఉన్న పర్యావరణ లక్షణాలను' అధ్యయనం చేసినందుకు గోవా యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు గవర్నర్ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను యూనివర్సిరటీ స్నాతకోత్సవంలో అందుకున్నారు. అమెరికాలోని ఎస్సీఓఆర్ - ఐక్యూఓఇ నుంచి సెమినార్‌కు హాజరయ్యేందుకు భారతదేశం నుంచి ఇన్విటేషన్ అందుకున్న ఏకైక శాస్త్ర డా. క్రాంతి కుమార్. జర్మని రాజధాని బెర్లిన్‌లోఓ జూలై 10 -26 లలో జరిగిఇ శాస్త్రీయ సదస్సులో భాతర ప్రతినిధిగా పాల్గొన్నారు. ప్రస్తుతం క్రాంతి కుమార్ సెంటర్ ఫర్ మెరైన లివింగ్ రీసోర్స సంస్థ కేరళలోని కొచ్చిలో సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. ఎం ఎస్సీ గోల్డ్ మెడల్ సాధించిన నవభారత్ విద్యార్థి రంగు సాయి కుమార్‌తో సహాఆరుగురికి 7 బంగారు పతకాలు లభించాయి. బంగారు పతకాలు సాధిం చిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గాదె నర్సింహారెడ్డి కరస్పాండెంట్‌జీవి.లింగారెడ్డి, డైరెక్టర్స్ ,అధ్యాపక బృంధం అభినందించారు.

## బూస్టర్ డోస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*తల్లాడ, ఆగష్టు 29,ప్రభాతవార్త*

కరోనా బూస్టర్ డోస్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ పిహెచ్‌సి వైద్యాదికారి డాక్టర్ నవ్యకాంత్ అన్నారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపధ్యంలో వాక్సిన్ వేయించుకోవడం ఒకకటే మార్గమని చెప్పారు. ప్రస్తుతం తల్లాడ వైద్యశాలలో వాక్సిన్ నిల్వ సరిపడా ఉన్నందున గ్రామంలోని ఆశా,లేదా ఎఎన్‌ఎంలను సంప్రదించి వాక్సిన్ వేయిచుకోవాలని, అపోహలు మాని అందరూ నూరు శాతం కరోనా టీకాలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వి నవ్యకాంత్ అన్నారు

## ప్రయాణీకులపై తేనె టీగల దాడి

*కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:*

బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణీకులపై తేనెటీగలు దాడి చేసిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్ వద్ద చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఖమ్మం వెళ్ళేందుకు బస్ కోసం క్రాస్ రోడ్డు వద్ద వేచి ఉండగా ఒక్కసారి తేనెటీగల గుంపు వచ్చి దాడి చేసింది.దీంతో ప్రయాణీకులు పరుగులు పెట్టారు.దాడి చేయడంతో స్ధానిక ఆస్పత్రికి వెళ్ళి వైద్యం చేయించుకున్నారు.

# జిల్లా వైద్యశాల తరలింపునకు తిరుమలాయపాలెం అనుకూలం

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో కొనసాగుతున్న వైద్య విధాన పరిషత్ రూపురేఖలు ఉన్నాయా అంటే అవేనని చెప్పాలి. ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ప్రధాన జిల్లా ఆప్పత్రి ఖమ్మం మెడికల్ కాలేజీకి తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇవ్వగా అక్కడ కొనసాగుతున్న జిల్లా ప్రధాన ఆస్పత్రి జిల్లా పరిధిలో ఉన్న అతి తక్కువ దూరంలో ఉనన మండల కేంద్రానికి తరలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనికి పూర్తిగా తిరుమలాయపాలెంలో ఉన్న ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ అనుకూలమని పలువురు విశ్లేషిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూత వెయిట్ దూరంలో ఉన్న తిరుమలాయపాలెం మండల కేంద్రం ఖమ్మం జిల్లా కేంద్రానికి సుమారు 15కిలోమీటచర్ దూరంలో ఉన్నది. ఏలాంటి అంబులెన్స్ అయినా ఏలాంటి వైద్య






సదుపాయాలైన 10 నుంచి 10నిమిషాల్లో తిరుమలాయపాలెం మండలానికి చేరుకుంటాయి. కానీ జిల్లాలో కొనసాగుతున్న జిల్లా ఆస్పత్రికి తిరుమలాయపాలెంలో కొనసాగుతున్న ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆస్పత్రి అనుకూలమని వివిధ రాజకీయ పార్టీలు కోరుతున్నారు. కానీ దీనినిగతంలో ప్రాతినిద్యం వహించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుమారు రూ. 6కోట్ల 50లక్షల వ్యయంతో సుమారు 4ఎకరాల విస్తరణలో సుశిలమైన వైద్యశాలను నిర్మించారు. దీనిలో ఏలాంటి సౌకర్యాలు లేక సుమారు 40 నుంచి 35 పడకల ఆస్పత్రి ఖాళీగా దర్శనమిస్తుంది. జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రి ఇక్కడ తరలిస్తే దీని రూపురేఖలు మారుతాయని ప్రజలు ఆశిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆస్పత్రికి తిరుమలాయపాలెం వైద్య విధాన పరిషత్ అనుకూలమని ప్రజా ప్రతినిధులు, ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

చేనేత కార్మికులను ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని వృత్తినే నమ్ముకుంటున్న చేనేత కార్మికులను ప్రభుత్వం ఏలాంటి పూచికత్ లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని, పద్మశాలి మండల నూతన అద్యక్షులు సిరిదగ్గే ఉపేందర్ అన్నారు ఖమ్మంలో ఆదివారం ఐఎంఏ పంక్షన్ హాల్‌లో జరిగిన పాలేరు నియోజకవర్గ మండల అద్యక్షుల ఎన్నికల్లో తిరుమలాయపాలెం నూతన అద్యక్షులుగా సిరిగదె ఉపేందర్‌ని ఏకగ్రీవంగా ఎనినకగా ఆయనకు ఖమ్మం జిల్లా అద్యక్షులు కమర్దపు మురళి నియమక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.... సమాజంలో ఒక మనిషి ఆత్మగౌరవంతో తిరుగుతున్నాడు. అంటే చేనేత కార్మికుల శ్రమ అనిఆయన అన్నారు. ఆది మానవుడు మొదట భగవంతుడిచ్చిన దేహాన్ని చెట్ల ఆకులతో చుట్టుకునేవాడని,రానురాను మారుతున్న కాలంతో పాటు మానవుల్లో అలవర్చుకున్న కుల వృత్తులలో చేనేత కార్మికుడు మనుషులకి వస్త్రాలను అందించి తమ దేహాలకు బట్టలను అందించిన మొదటి వ్యక్తి చేనేతకార్మికుడని ఆయన కనిపెట్టిన వృత్తిని రాను రాను యంత్రాలతో దుస్తులను తయారుచేసి చేనేత కార్మికుడికి జీవనం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిస్తున్న పాలకులు కూడా వారిని గుర్తించి వృత్తి పట్ల గౌరవించే వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్నరాష్ట్ర జిల్లా నాయకులను ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# అధైర్యపడకండి - అండగా ఉంటాం: కేంద్రమంత్రి బిఎల్.వర్మ

**-కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి -బాధిత కుటుంబానికి రక్షణ కల్పించేందుకు చర్యలు**

**ఖమ్మంరూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త**

ఆగస్టు 15న దారుణ హత్యకు గురైన టీఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య కుటుంబాన్ని ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోపరేటివ్ శాఖ మంత్రి బి.ఎల్.వర్మ సోమవారం



పరామర్శించారు. ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామానికి వెళ్లి తమ్మినేని కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హత్య ఉదంతాన్ని కృష్ణయ్య భార్య మంగతాయి, కుమారుడు నవీన్, కుమార్తె రజితలను అడిగి తెలుసుకున్నారు. హత్యజరిగిన తీరు, దానికి గల



కారణాలను కేంద్రమంత్రికి కుటుంబ సభ్యులు వివరించారు. హత్యకు కారకులైన వారిని ఇంతవరకు పోలీసులు అరెస్టు చేయలేదని, కేసును పోలీసులు నీరుగారే ్చ ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రధాన నిందితుడిగా పేర్కొన్న వారిని కేసు నుండి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని, మా ప్రాణాలకు రక్షణ లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.ఎల్.వర్మ స్పందిస్తూ సొంత పార్టీ కార్యకర్త ఇంత దారుణంగా హత్యగావించబడితే ఏ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. బాధితుల ఫిర్యాదు కోణంలో విచారణ సాగాలన్నారు. ఈ విషయంపై ఉన్నత పోలీసు అధికారులతో మాట్లాడతానని కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు. హత్యచేసిన వారు ఎంతటివారైనా శిక్షించితీరాలన్నారు. కృష్ణయ్య కుటుంబానికి రక్షణ విషయమై సి.పితో మాట్లాడతానన్నారు. మంత్రి వెంట బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమీందర్‌రెడ్డి, బిజెపి



కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్‌రావు, నున్నా రవి, దేవకీ వాసుదేవ్, కోనేరు చిన్ని, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్‌గౌడ్, మండల బిజెపి అధ్యక్షులు బుట్టా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీమణి కందాళ విజయమ్మ చేయూత

**47 కుటుంబాలకు 10వేల చొప్పున ఆర్థిక సహాయం**

**ఖమ్మంరూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త**

ఖమ్మంరూరల్ మండలంలోని పలు కుటుంబాలలో వివిధ కారణాలతో మృతిచెందిన 47 మంది యొక్క కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిచెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి రూ.10వేలరూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వై.వరప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మండల నాయకులు నల్లపునేని భాస్కర్‌రావు, ఎంపీటీసీ గొడ్డుగొర్ల వెంకన్న, గ్రామరైతు కన్వీనర్ తూమాటి ఉపేందర్, మద్దులపల్లి ఉపసర్పంచ్ నల్లపునేని రామయ్య తదితరులు పాల్గొన్నారు.






## కల్లుగీత కార్మికుల ధర్నా



**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

బృహత్ ప్రకృతి వనాల పెంపుదల పేరుతో నేలకొండపలి ్లలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన గల ఈత చెట్ల తొలగించి ఇతర చెట్ల మొక్కలను నాటేందుకు మండల అధికారులు చేస్తున్న చర్యలను నిరసిస్తూ స్దానిక కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికలు సోమవారం ్ల మండల పరిషత్ కార్యాలయం ముందు బైటాయించి నిరసన ధర్నా ఆంధోళన నిర్వహించారు. ఈత చెట్ల తొలగింపు పనులను అధికారులు వెంటనే నిల్పి వేయాలని, ఈత చెట్ల కల్లుగీత వృత్తి పని పైననే ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నినాదాలు చేసారు. అనంతరం, స్దానిక మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావుకు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమం లో కల్లు గీతకార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ ్వరరావు, మల్లారపు నర్సి ంహరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కాసాని లింగయ్య, పుల్లయ్య, హరి సత్యబ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి వీరస్వామి, కాసాని సతీష్ , జెర్రిపోతుల అంజనీ, హరి కృష్ణ, పూజల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలుగు భాషాదినోత్స వం వేడుకలను సోమవారం నేలకొండపలి ్ల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన ్సపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ తెలుగు గ్రాంధిక, వ్యవహారిక భాషల జౌన్నత్యాన్ని, ఆవశ్యకతన వివరించారు. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రభుత్వ కళాశాల వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, తెలుగు విభాగం అధ్యాపకులు ఆర్.కోటమ్మ, కళాశాల అధ్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

